KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
|---|---|---|
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

బుధవారం 27 మే 2026 | పేజీలు 16




## పవన్ కేంద్రంగా..

# బీజేపి వ్యూహాత్మక రాజకీయం..!!

- రాష్ట్రంలో 'కీ' రోల్ పోషించాలన్న భావన
- ఇప్పటికే అమిత్ షా పలు మార్లు పవన్‌కు ఉపదేశాలు
- కాపు సామాజిక ఓటు బ్యాంక్‌లక్ష్యం
- భవిష్యత్తులో ఒంటరిగా ఎదిగేందుకు ఇప్పటి నుంచే వ్యూహం

- హిందుత్వ ఓట్లను ఏకీకృతం చేయడానికి సనాతన ధర్మం పలుకులు
- రాష్ట్ర బీజేపి నేతల వైఖరిపై పవన్ అసంతృప్తి
- తమిళనాడు రాజకీయాలపై రాష్ట్ర నేతల వ్యాఖ్యలపై పవన్ వివరణ
- ఏపిలో రాజకీయ స్థిరత్వం కోసమే బీజేపి, టిడిపితో కలిసి కూటమి

**మనసులో మాట, బ్యూరో, అమరావతి:** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కేంద్రంగా బీజేపి వ్యూహాత్మక అడుగులు వేస్తుంది.రాష్ట్రంలో ' కీ'రోల్ పాటించాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఒక వైపు కూటమిలో భాగస్వామి అయినప్పటికీ 2029 లో బలమైన శక్తిగా ఎదిగేందుకు ఇప్పటి నుంచే పునాదులు వేసుకుంటోంది. 2024 ఎన్నికల్లో టీడీపీజనసేనబీజేపీ కూటమి ఘనవిజయం సాధించినప్పటికీ, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం బీజేపీ పవన్‌ను కేంద్రంగా చేసుకుని రాజకీయ వ్యూహాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు రచిస్తోంది. పవన్ కళ్యాణ్ కేంద్రంగా బీజేపీ ప్రధాన వ్యూహాలు కూటమిలో 'సమతుల్యత' . ఏపీలో తెలుగుదేశం పార్టీ అత్యంత బలమైన క్షేత్రస్థాయి క్యాడర్ కలిగిన పార్టీ. కూటమిలో చంద్రబాబు నాయుడి ఆధిపత్యాన్ని కొంతవరకు సమతూకం చేయాలంటే పవన్ కళ్యాణ్ బలం బీజేపీకి అవసరం. అందుకే ఢిల్లీ పెద్దలు పవన్‌కు జాతీయ స్థాయిలో అమితమైన ప్రాధాన్యత ఇస్తున్నారన్న భావన కలుగుతోంది.

**కాపు సామాజికవర్గం ఓటు బ్యాంక్:**
ఏపీలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న కాపు సామాజికవర్గాన్ని తమ వైపు తిప్పుకోవడానికి పవన్ కళ్యాణ్ సరైన వంతెన అని బీజేపీ భావిస్తోంది. పవన్ ద్వారా

..మిగతా 2లో



## ఆటోనగర్లో భారీ అగ్నిప్రమాదం

**తెనాలి మే26మనసులో మాట :** మండలంలోని సోమ సుందరపాలెం లోని ఆటోనగర్‌లో కెమికల్ ఫ్యాక్టరీలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని, ఫైరింజన్ సహాయంతో మం టలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## లోకేశ్ ఎదుగుదలపై జగన్ ఆందోళన : ప్రత్తిపాటి

- రూ. లక్ష సభ్యత్వాల్లో చిలకలూరిపేట రాష్ట్రంలోనే మూడోస్థానంలో నిలిచింది
- నియోజకవర్గంలో 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణా ఏర్పాట్లు
- 29న నిర్వహించే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు ప్రత్తిపాటి




**చిలకలూరిపేట మే 26 మనసులో మాట :** తన అంచనాలకు అందనివిధంగా రాష్ట్రంలో, జాతీయరాజకీయాల్లో లోకేశ్ ఎదుగుతున్న తీరుతో జగన్ లో భయం మొదలైందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తన పనితీరు, సమర్థతతో టీడీపీ యువనేత అటు ప్రజల్లో, ఇటు ప్రభుత్వంలో ఇప్పటికే మంచి పట్టు సాధించి, తన రాజకీయ జీవితానికి ముగింపు పలికే స్థాయికి చేరాడన్న ఈర్ష్యతోనే జగన్, లోకేశ్ ను లక్ష్యంగా చేసుకొని నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు.మంగళవారం ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. లోకేశ్, చంద్రబాబులపై జగన్ విషప్రచారం.. మహానాడు నిర్వహణ.. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సహా పలు అంశాలపై ఆయన స్పందించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి జగన్ చేయలేని దాన్ని, లోకేశ్ నెలల వ్యవధిలో సాకారంచేసి 15వేలకు పైగా నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాడని ప్రత్తిపాటి చెప్పారు. తాను సృష్టించిన అడ్డంకులు, కోర్టుల్లో వేసిన 200కు పైగా కేసుల్ని దాటుకొని మరీ లోకేశ్ మెగా డీఎస్సీని అమలుచేశాడన్న ఉక్రోషంతోనే జగన్ నిరాధార ఆరోపణలకు తెగబడ్డాడన్నారు. ఇదే విధంగా చంద్రబాబు, లోకేశ్ లు ప్రభుత్వ ఉద్యోగాల న్నీ భర్తీచేసి, 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేరిస్తే



## మహానాడుకు ముస్తాబైన వినుకొండ నియోజకవర్గం...

2

- వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# లోకేశ్ ఎదుగుదలపై జగన్ ఆందోళన : ప్రత్తిపాటి

(మొదటి పేజీ తరువాయి)



యువత దృష్టిలో తాను ఎప్పటికీ శత్రువుగానే మిగిలిపోతాన్న భయమే జగన్ తో దుష్ప్రచారం చేయిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. తాను యువత జీవితాలను మత్తులో ముంచితే, లోకేశ్ వారిని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేక పోతునాడన్నారు. విషప్రచారంతో ప్రజల్ని నమ్మించాలన్న లక్షణం జగన్ రక్తంలోనే ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయాల్లో వేగంగా ఎదుగుతున్న లోకేశ్ కు చెక్ పెట్టాలన్న దురాలోచనతో పాటు, చంద్రబాబు, లోకేశ్ ల కష్టంపై, ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న పాజిటివ్ నెస్ పై నెగటివ్ ప్రచారంతో లబ్ధిపొందాలన్నదే జగన్ తాపత్రయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. జగన్ ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడటమే గాక, సూపర్ 6 అమలులోనూ చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచార న్నారు. యువనేత లోకేశ్ పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచే దిశగా కసరత్తు చేస్తున్నార ని, దానిలో భాగంగానే తాజాగా ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలో సమర్థత, అనుభవానికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు.

**హైబ్రిడ్ మోడ్ మహానాడుకు గిన్నిస్ రికార్డ్స్ పురస్కారం.**

దేశంలోనే తొలిసారి టీడీపీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మోడ్ మహానాడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కనుందని, ఎల్ ఈడీ స్క్రీన్స్, డిజిటల్ అటెండెన్స్, వంటి విభిన్న ఆలోచనలతో ఈ మహానాడు పార్టీ చరిత్రలో ప్రత్యేకస్థానం పొందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. దేశ ఆర్థిక పరిరక్షణ కోసమే వినూత్న విధానంలో ఈసారి టీడీపీ పండగను సరికొత్తగా నిర్వహించాలని అధినేత చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ఆలోచన చేశారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహానాడు నిర్వహణలోనూ మార్పులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్ల నుంచి ఒక్కో క్లస్టర్ పరిధిలో 500 మంది చొప్పున నియోజకవర్గంలో 5 నుంచి 6 వేల మంది భాగస్వాములు అవుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలోనే శాశ్వత సభ్యత్వాల స్థానంలో చిలకలూరిపేట మూడో స్థానంలో నిలిచిందని, నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. చంద్రబాబు మార్గదర్శకాలు, లోకేశ్ సూచనలు, అనుగుణంగా మహానాడును విజయవంతం చేయబోతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్యక్షంగా నెల్లూరులో మహానాడు నిర్వహించి ఉంటే వేల వాహనాలకు లక్షల లీటర్ల ఇంధన ఖర్చయ్యేదన్నారు.

**ప్రజారోగ్య పరిరక్షణే ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రథమ కర్తవ్యం**

నియోజకవర్గంతో పాటు.. పల్నాడు ఇతర జిల్లాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్తిపాటి ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తోందని, దానిలో భాగంగానే 29వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారికి ఉచిత వైద్యసేవలే కాకుండా .. కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని చెప్పారు. శిబిరానికి వచ్చే ప్రజలకోసం భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రతిఏటా మే 29న ప్రత్తిపాటి ఫౌండేషన్, ప్రముఖ వైద్య సంస్థలతో కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. ఈ తరహా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ అనారోగ్య సమస్యల నుంచి బయటపడాలని ప్రత్తిపాటి సూచించారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వర్ రాష్ట్ర కార్యదర్శి ఆడక స్వాములు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, షేక్ మస్తాన్ వలి, మురకొండ మల్లిబాబు, షేక్ వహబ్, బేరింగ్ మౌలాలి, గంజి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కేంద్రంగా.. బీజేపి వ్యూహాత్మక రాజకీయం..!!

(మొదటి పేజీ తరువాయి)

ఆ సామాజికవర్గ మద్దతు పొంది, భవిష్యత్తులో ఒంటరిగా ఎదిగేందుకు పునాది వేసుకుంటోంది. ఇతర పార్టీలలో ఉన్న కాపు సామాజిక నేతలను తమ వైపుకు తిప్పుకునేందుకు వ్యూహం సిద్ధం చేస్తున్నట్టుగా సమాచారం అందుతోంది. అయితే బీజేపి యువతను తమవైపుకు తిప్పుకునేందుకు తెలంగాణాలో బండి సంజయ్ లాంటి మాస్ లీడర్లు లేకపోవడం బీజేపికి మైనస్ గా కనిపిస్తోంది. బీజేపి వాయిస్‌ను గట్టిగా వినిపించే మాస్ లేకపోవడంతో బీజేపి పెద్దలు పవన్ వెంట నడవాల్సి వస్తుంది. రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు మాదవ్ ఉన్నప్పటికీ ఆయన క్లాస్ లీడర్గను మాత్రమే రపభావితం చేయగలడన్న భావన పార్టీలోనే వ్యక్తమవుతోంది.

**యువత మరియు ప్రజాకర్షణ:**

బీజేపికి ఏపీలో బలమైన మాస్ లీడర్ లేరు. పవన్ కళ్యాణ్‌కు ఉన్న క్రేజ్, యువతలో ఉన్న ఫాలోయింగ్‌ను ఉపయోగించుకుని క్షేత్ర స్థాయిలో తమ ఓటు షేర్‌ను పెంచుకోవాలని చూస్తోంది.ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం, హిందూ దేవాలయాల రక్షణపై గట్టిగా మాట్లాడుతున్నారు. ఈ లీడర్‌షిప్ శైలి బీజేపీ భావజాలానికి సరిగ్గా సరిపోతుంది. తద్వారా హిందుత్వ ఓట్లను ఏకీకృతం చేసే బాధ్యతను పవన్‌కు అప్పగించిన ట్లు కనిపిస్తోంది.

**వర్తమాన పరిణామాలు :**

కూటమిలో అంతర్గత సవాళ్లు ,రాజకీయ వ్యూహాలు ఎలా ఉన్నప్పటికీ, ప్రస్తుత మే 2026 నాటి పరిణామాలు కూటమిలో కొన్ని అంతర్గత విభేదాలను, ఆసక్తికర చర్చలను తెరపైకి తెచ్చాయి. మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు (మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అరెస్ట్ కోసం పవన్ కళ్యాణ్, అమిత్ షాను కలిశారనే ప్రచారం) తీవ్ర దుమారం రేపాయి. దీనిపై జనసేన తీవ్రంగా స్పందిస్తూ పోలీసులకు ఫిర్యాదులు కూడా చేసింది.

**స్థానిక బీజేపీ నేతలపై పవన్ అసంతృప్తి:**

ఈ వివాదంపై స్పందించిన పవన్ కళ్యాణ్, రాజమండ్రి జనసేన సమావేశంలో మాట్లాడుతూ... తమ మిత్రపక్షమైన రాష్ట్ర బీజేపీ నేతల వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనపై ఇటువంటి ఆరోపణలు వస్తున్నప్పుడు రాష్ట్ర బీజేపీ నాయకత్వం తగిన రీతిలో స్పందించలేదని ఆయన తప్పు పట్టారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాదవ్‌సైతం పవన్‌పై వచ్చిన ఆరోపణలు ఖండించకపోవడం భాధకరమని మాట్లాడినట్లు తెలుస్తోంది.

**కేంద్ర పెద్దలతో సడలని బంధం:**

రాష్ట్ర స్థాయి నేతలతో కొంత గ్యాప్ కనిపిస్తున్నప్పటికీ, కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా వంటి పెద్దలతో పవన్‌కు ఉన్న సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి. అమిత్ షా దేశంలోనే అత్యంత శక్తివంతమైన హోంమంత్రి అంటూ పవన్ తాజాగా ప్రశంసలు కురిపించారు.ఇటీవల జనసేన నేతలతో కలిసి పవన్ అమిత్‌షాను కలిశారు. భవిష్యత్తు రాజకీయాలపై మాట్లాడినట్లు తెలుస్తోంది. అదే విధంగా రాష్ట్ర ప్రయోజనాలకోసం వివిధ శాఖల ద్వారా నిధుల కోసం పవన్ కేంద్ర పెద్దలతో మాట్లాడినటుల తెలుస్తోంది.

ఇదిఇలావుండగా, భవిష్యత్తు రాజకీయాల వైపు అడుగులు బీజేపీ పవన్‌ను వాడుకుంటూనే, అటు పవన్ కళ్యాణ్ కూడా తన సొంత రాజకీయ సామ్రాజ్యాన్ని నిర్మించుకోవడానికి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు

**2029 ఎన్నికల వ్యూహం:**

పవన్ కళ్యాణ్ కేవలం డిప్యూటీ సీఎంగానే ఉండిపోకుండా, 2029 ఎన్నికల కోసం నిశ్శబ్దంగా పునాది వేస్తున్నారు. ఆయన తనకు కేటాయించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో (ముఖ్యంగా ఉత్తరాంధ్ర ఏజెన్సీ ఏరియాల్లో) జనసేనను బలోపేతం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జనసేన ఇప్పటికే 10 మందితో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

**తమిళనాడు రాజకీయాలతో పోలికలు, పవన్ స్పష్టత:**


తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ సాధించిన వేగవంతమైన విజయంపై సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్న తరుణంలో, పవన్ కళ్యాణ్ జనసైనికులకు స్పష్టత ఇచ్చారు. "తమిళనాడు రాజకీయాలు వేరు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేరు" అని చెప్తూ, ఏపీలో రాజకీయ స్థిరత్వం కోసమే తాను బీజేపీ, టీడీపీలతో కలిసి కూటమిగా వెళ్తున్నానని తన వ్యూహాన్ని సమర్థించుకున్నారు. తాను ముఖ్యమంత్రి పీఠం కోసం కాదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ఆవిర్భావ లక్ష్యమే అధికారం అన్న సంగతి పవన్‌మర్చిపోయారా అన్న భావన రాజకీయ విశ్లేషకులలో వ్యక్తమవుతోంది. దీంతో పారటీలోనే కొందరు భాహ్యంగా వ్యతిరేకించకపోయిన భౌవిష్యత్తు రాజకీయాలలో ఎదగాలనుకునే నేతలు పార్టీ విడిచి వళ్ళే అవకాశం లేకపోలేదు. అదికోసం అర్రులు చాస్తున్న నేపథ్యంలో పవన్ చేస్తున్న వ్యాఖ్యలు రుచించడం లేదు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో జనసేన, వర్సెస్ టిడిపి గా ఉంది.

# మహానాడుకు ముస్తాబైన వినుకొండ నియోజకవర్గం...

**వినుకొండ,మే 26,(మనసులో మాట)**

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఉన్నత ఆశయాల సాధనే ధ్యేయంగా,పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర విజన్ 2047' స్వప్నాన్ని సాకారం చేసే దిశగా మే 27, 28 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోయే మహానాడుకు వినుకొండ నియోజకవర్గం సర్వసన్నద్ధమైంది, పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరగనున్న ఈ మహానాడు పండుగ ఏర్పాట్లను ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు స్వయంగా పర్యవేక్షించారు, నియోజకవర్గవ్యాప్తంగా పసుపు జెండాలు, ప్రచార పటాలు, తోరణాలతో మహానాడు ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశామని, తరలివచ్చే కార్యకర్తలకు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో పాటు ప్రత్యేక భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నాడు అన్నగారు వేసిన బలమైన పునాది, నేడు చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ప్రగతి బాట, రేపటి తరం భవిష్యత్తు కోసం లోకేష్ బాబు పడుతున్న తపనను గుండెల్లో నింపుకుని వినుకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుండి పసుపు సైన్యం భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు,స మస్యల అధిగమనానికి సాంకేతికతను జోడించి అంతర్జాలం ద్వారా నిర్వహిస్తున్న ఈ మహానాడు కోసం నియోజకవర్గ పరిధిలో మొత్తం 13 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా మండలాల పరిధిలోని ముఖ్య స్థలాలలో ఈ సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ మహానాడు వేదికగా ఏర్పాటు చేసిన క్లస్టర్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయి అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారని, ఆ తీర్మానాలను రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకువెళతారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకత్వం చేసే దిశా నిర్దేశక ప్రసంగాలను స్పష్టంగా వీక్షించేందుకు ఆయా క్లస్టర్ల మహానాడు వేదికల వద్ద భారీ తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత తీవ్ర వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హాజరయ్యే కార్యకర్తలకు, అభిమానులకు తాగునీరు, చల్లదనం, నివాస వసతి వంటి ఏర్పాట్లలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులను కోరారు, మహానాడు జరిగే వేదికల వద్ద రక్షణ భటుల పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎక్కడా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు, వీటితో పాటు అత్యవసర సేవల కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి వేదిక వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను, అత్యవసర చికిత్స వాహన సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ మహానాడు ప్రతిష్టాత్మక సమావేశాల నిర్వహణలో భాగంగా బొల్లాపల్లి మండలంలో క్లస్టర్1 మేళ్లవాగు లక్ష్మీ సరస్వతి పాఠశాల, క్లస్టర్2 గుట్లపల్లి సచివాలయం ఎదురు, క్లస్టర్3 బొల్లాపల్లి గ్రామం, ఈపూరు మండలంలో క్లస్టర్4 ముప్పాళ్ల కళ్యాణమండపం, క్లస్టర్5 ఈపూరు కళ్యాణమండపం వేదికలుగా నిలిచాయి, అలాగే శావల్యాపురం మండలంలో క్లస్టర్6 నరసరావుపేట రహదారి శివశక్తి అతిథి గృహం, క్లస్టర్7 బొందిలిపాలెం అమ్మవారి దేవాలయం వద్ద, వినుకొండ మండలంలో క్లస్టర్8 నరసరావుపేట రహదారి కేజీఎల్ కళ్యాణ వేదిక, క్లస్టర్9 ఏనుగుపాలెం రహదారి శారదాంబ కళ్యాణ వేదికలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక






# డిజిటల్ మహానాడు కార్యక్రమానికి టిడిపి శ్రేణులు తరలిరావాలి

**రేపల్లె మే 26మనసులోమాట**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించే మహానాడుకు నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరవాలని రేపల్లె నియోజకవర్గం పరిశీలకులు అన్నా బత్తిని జయలక్ష్మి పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఈ నెల 27,28న క్లస్టర్స్ పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహానాడు* కార్యక్రమం గురించి మంగళవారం రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్స్ ఇంచార్జ్ లు మరియు మండల పార్టీ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో రేపల్లె చూడపాలెం నగరం చెరుకుపల్లి గ్రామాలను క్లస్టర్ల హెడ్ క్వార్టర్లుగా నియమించి ఆ ప్రాంతంలో మహానాడు కార్యక్రమం వర్చువల్ గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలియజేశారు సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ మహానాడు కార్యక్రమానికి అవసరమగు సామాగ్రిని అందచేస్తున్న మని మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలియజేశారు ఈనెల 27 28 తేదీల్లో జరిగే మహానాడుకు టిడిపి శ్రేణులు క్లస్టర్ల పరిధిలో హాజరుకావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ,నియోజకవర్గ పరిశీలకులు అన్నాబత్తుని జయలక్ష్మి, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరావు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ జీ వి నాగేశ్వరరావు పాల్గొన్నారు

# మహానాడుకు ముస్తాబైన వినుకొండ నియోజకవర్గం...

- **వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**
- **ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపు**

**వినుకొండ,మే 26,(మనసులో మాట)**

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఉన్నత ఆశయాల సాధనే ధ్యేయంగా,పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర విజన్ 2047' స్వప్నాన్ని సాకారం చేసే దిశగా మే 27, 28 తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోయే మహానాడుకు వినుకొండ నియోజకవర్గం సర్వసన్నద్ధమైంది, పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ నేతృత్వంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరగనున్న ఈ మహానాడు పండుగ ఏర్పాట్లను ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు స్వయంగా పర్యవేక్షించారు, నియోజకవర్గవ్యాప్తంగా పసుపు జెండాలు, ప్రచార పటాలు, తోరణాలతో మహానాడు ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశామని, తరలివచ్చే కార్యకర్తలకు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులతో పాటు ప్రత్యేక భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నాడు అన్నగారు వేసిన బలమైన పునాది, నేడు చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ప్రగతి బాట, రేపటి తరం భవిష్యత్తు కోసం లోకేష్ బాబు పడుతున్న తపనను గుండెల్లో నింపుకుని వినుకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుండి పసుపు సైన్యం భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు,



సమస్యల అధిగమనానికి సాంకేతికతను జోడించి అంతర్జాలం ద్వారా నిర్వహిస్తున్న ఈ మహానాడు కోసం నియోజకవర్గ పరిధిలో మొత్తం 13 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా మండలాల పరిధిలోని ముఖ్య స్థలాలలో ఈ సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు. ఈ మహానాడు వేదికగా ఏర్పాటు చేసిన క్లస్టర్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయి అంశాలపై విస్తృతంగా చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారని, ఆ తీర్మానాలను రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకువెళతారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర, జాతీయ పార్టీ నాయకత్వం చేసే దిశా నిర్దేశక ప్రసంగాలను స్పష్టంగా వీక్షించేందుకు ఆయా క్లస్టర్ల మహానాడు వేదికల వద్ద భారీ తెరలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత తీవ్ర వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హాజరయ్యే కార్యకర్తలకు, అభిమానులకు తాగునీరు, చల్లదనం, నివాస వసతి వంటి ఏర్పాట్లలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులను కోరారు, మహానాడు జరిగే వేదికల వద్ద రక్షక భటుల పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎక్కడా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు, వీటితో పాటు అత్యవసర సేవల కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి వేదిక వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను, అత్యవసర చికిత్స వాహన సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

ఈ మహానాడు ప్రతిష్టాత్మక సమావేశాల నిర్వహణలో భాగంగా బొల్లాపల్లి మండలంలో క్లస్టర్1 మేళ్లవాగు లక్ష్మీ సరస్వతి పాఠశాల, క్లస్టర్2 గుట్లపల్లి సచివాలయం ఎదురు, క్లస్టర్3 బొల్లాపల్లి గ్రామం, ఈపూరు మండలంలో క్లస్టర్4 ముప్పాళ్ల కల్యాణమండపం, క్లస్టర్5 ఈపూరు కల్యాణమండపం వేదికలుగా నిలిచాయి, అలాగే శావల్యాపురం మండలంలో క్లస్టర్6 నరసరావుపేట రహదారి శివశక్తి అతిథి గృహం, క్లస్టర్7 బొందిలిపాలెం అమ్మవారి దేవాలయం వద్ద, వినుకొండ మండలంలో క్లస్టర్8 నరసరావుపేట రహదారి కేజీఎల్ కళ్యాణ వేదిక, క్లస్టర్9 ఏనుగుపాలెం రహదారి శారదాంబ కళ్యాణ వేదికలో ఏర్పాట్లు పూర్తి చేశారు. వినుకొండ పట్టణ పరిధిలో క్లస్టర్10 గంగినేని కళ్యాణ వేదిక, క్లస్టర్11 కేఎస్ కళ్యాణ వేదిక, నూజెండ్ల మండలంలో క్లస్టర్12 ఐనవోలు గ్రామం, క్లస్టర్13 జెనిత్ పాఠశాల వద్ద ఈ అంతర్జాల సమావేశాలు జరగనున్నాయి. ఈ చారిత్రాత్మక పసుపు పండుగలో తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అందరూ పెద్ద ఎత్తున భాగస్వాములై విజయవంతం చేయాలని, క్రమశిక్షణతో కూడిన పసుపు సైన్యం సత్తాను ప్రపంచానికి చాటిచెప్పాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హృదయపూర్వకంగా పిలుపునిచ్చారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు

- **అనాధ శవానికి అంతక్రియలు..**
- **అనాధ శవానికి అంత్యక్రియలు చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు**



**వినుకొండ,మే 26 (మనసులో మాట)**

ఆదర్శ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అనాధ శవానికి అంతక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ వినుకొండ మండలం చీకటిగల పాలెం వినుకొండ మధ్య రైల్వే ట్రాక్ పై గుర్తుతెలియని వ్యక్తి గత 5 రోజుల క్రితం మృతి చెందారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచి మృతుని ఆచూకీ ప్రయత్నించిన ఆచూకీ లభించక పోవటంతో సమాచారం తెలుసుకున్న ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రైల్వే పోలీసుల అనుమతితో మృతదేహాన్ని సందర్శించి అనాధ శవాన్ని స్వయంగా స్మశానానికి తరలించి అంతక్రియలు చేసినట్లు తెలిపారు,ఎవరూ లేని ఈ అనాధ కు 50 సంవత్సరాల వయసు ఉంటుందని, ఆచూకీకై ఐదు రోజులుగా ప్రయత్నించిన సమాచారం తెలియలేదని పోలీసులు తెలపడంతో, అనాధ శవానికి అంతక్రియలు చేయడం జరిగిందన్నారు. ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో ఇప్పటికి అనేక అనాధ శవాలకు అంతక్రియలు చేయడం జరిగిందని అన్నారు, కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పివి సురేష్ బాబు, వ్యవస్థాపక అధ్యక్షులు పువ్వాడ కృష్ణ, షేక్ అక్బర్ బాషా, గుంటకల అంజి, షేక్. మాలిక్, సభ్యులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రికల్ స్కూటర్ పై సి హెచ్ సి కార్యక్రమానికి హాజరైన చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మే 26,(మనసులో మాట)**

పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ చీఫ్ విప్,శ్రీ జీవీ ఆంజనేయులు సరికొత్త ఆదర్శాన్ని చాటారు, వినుకొండ పట్టణంలోని తన నివాసం నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు ఆయన స్వయంగా ఎలక్ట్రానిక్ స్కూటీపై ప్రయాణించారు.మంగళవారం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో జీవీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, నూతన కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా, ఆసుపత్రి అభివృద్ధికి కమిటీ సభ్యులంతా సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పంచాయతీ

# వాళ్ళు పట్టించుకోవట్లేదు

**ప్రతిపాడు మే 26**
**మనసులో మాట న్యూస్**



పత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు గ్రామంలో రోజురోజుకీ సమస్యలు తాండవం చేస్తున్నాయి. పారిశుద్ధ్యం పడక వేసింది. వీధి దీపాలు వెలగడం లేదు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పంచాయతీ వాళ్ళు పట్టించుకోవడం లేదు. పంచాయతీ సెక్రటరీ లేరు. డ్రైనేజీ కాలువలు తీసే వాళ్ళు లేరు, ఉన్న వాళ్ళని అడిగితే మాకు జీతాలు ఇవ్వడం లేదు మేము తీయమని చెబుతున్నారు. ఇదేమిటని పంచాయతీ ఆఫీస్ కి వెళ్లి అధికారులు అడిగితే సాయంత్రం నాలుగు ఇంటికి వస్తాం లేదా రేపు ఉదయం వస్తాం అని సమాధానం చెబుతూ, పట్టించుకోకుండగా ఫోన్లో మాట్లాడుకుంటున్నా వైనం. చేసేది ఏమీ లేక తమ ఇంటి ముందు ఉన్నటువంటి డ్రైనేజీని తామే శుభ్రం చేసుకుంటున్నాం అంటున్నా ప్రజలు. ఎన్నికలకు మాత్రం వీధి వీధి తిరుగుతూ మీ సమస్యలు మాకు చెప్పండి మేము పరిష్కరిస్తాం అని చెప్పిన నాయకులు ఎన్నిసార్లు మా సమస్యలను చెప్పిన పట్టించుకోవడం లేదు. కేవలం కొంతమందికి మాత్రమే కాపు కాస్తున్నారు మిగతా వాళ్ళు మనుషులు కాదా, మేము ఇంటి పన్ను కొట్టడం లేదా, పంచాయితీకి మా ఇంటి పన్ను చేరడం లేదా, మరి మా వీధిలో ఎందుకు వీధి దీపాలు వెలిగించడం లేదు, ఎందుకు డ్రైనేజీ కాలువ శుభ్రం చేయడం లేదు, మా సమస్యలు వినే నాథుడు లేడా, మా సమస్యలు ఎవరిదో చెప్పుకోవాలి, అని అంటున్న ప్రజలు...




# మహానాడుకు తరలి రావాలి

**తెనాలి మే26మనసులో మాట**

తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టే మహానాడు పొదుపు చర్యల్లో భాగంగా డిజిటల్ పద్ధతిలో నిర్వహించేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెనాలి నియోజకవర్గ పరిశీలకులు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ
అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 1800 క్లస్టర్స్ లో జరుపుటకు పార్టీ అధిష్టానం నిర్ణయించిన సందర్భంగా 27,28 తేదీల్లో తెనాలి నియోజకవర్గంలో ఉన్న10 క్లస్టర్స్ లో జరుగుతుందని తెలిపారు. మహానటి కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్,పాలడుగు సురేంద్ర,ఈదర పూర్ణచంద్,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,మల్లవరపు విజయ్,సాంబిరెడ్డి, సుబ్బారావు,గుమ్మడి ప్రసాద్,ఫణిదపు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పొట్లూరి సైదారావు ప్రమాణ స్వీకారం

- కూటమి ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- చైర్మన్ పొట్లూరి సైదారావు ను సన్మానిస్తున్న జివి ఆంజనేయులు



**వినుకొండ, మే 26,(మనసులో మాట)**

ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు,
స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్( సిహెచ్ సి) హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నూతన చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం ఆస్పత్రి ఆవరణలో ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జివి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ప్రముఖ న్యాయవాది పొట్లూరి సైదారావు పదవీ బాధ్యతలు చేపట్టారు, నూతన కమిటీ సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు,
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే పరమావధిగా బడ్జెట్‌లో ఏకంగా రూ. 19,305 కోట్లు కేటాయించిందని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా నిరుపేదలకు రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్య సహాయాన్ని అందిస్తోందని స్పష్టం చేశారు,గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం మందులు లేక వినుకొండ ప్రజలు డయాలసిస్ సేవల కోసం గుంటూరు, నరసరావుపేట వెళ్లాల్సి వచ్చేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 1.85 కోట్లతో డయాలసిస్ సెంటర్ మంజూరు చేయించి ఇక్కడే సేవలను అందుబాటులోకి తెచ్చిందని వెల్లడించారు,అలాగే 14 ఏళ్ల లోపు ఆడపిల్లలకు క్యాన్సర్ నివారణకు పీహెచ్‌సీల్లో హెచ్‌పీవీ (హెచ్ పి వి) వ్యాక్సిన్‌ను ఉచితంగా అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు, రానున్న రెండు నెలల్లో ఆసుపత్రిలోని డాక్టర్లు, సిబ్బంది ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తామని వెల్లడిస్తూ, నూతన కమిటీ చైర్మన్, సభ్యులు ఆసుపత్రి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వినుకొండ ఆసుపత్రిని ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక నెంబర్ వన్ మోడల్ హాస్పిటల్‌గా తీర్చిదిద్దాలని ఆయన కోరారు,వైద్యంతో పాటు వినుకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వినుకొండ ప్రజల చిరకాల వాంఛ అయిన శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ. 240 కోట్లతో భారీ తాగునీటి పథకాన్ని చంద్రబాబు నాయుడు మంజూరు చేశారని, దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని, రాబోయే రెండేళ్లలో ఇంటింటికీ ప్రతిరోజూ రక్షిత తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు, అలాగే రామలింగేశ్వర స్వామి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణ పనులను కూడా రూ. 1.85 కోట్లతో పూర్తి చేస్తున్నామని హర్షం వ్యక్తం ,కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ సి డి ఎస్ అధ్వర్యంలో కిశోరి వికాసం

**రేపల్లె మే 26మనసులోమాట**



రేపల్లె పట్టణంలోని శివాజీ పాఠశాలలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో “కిశోరి వికాసం” కార్యక్రమాన్ని మంగళవారం సిడిపిఓ ఎం సుచిత్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుక్తవయస్క బాలికల ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, పోషకాహారం, పరిశుభ్రతతో పాటు శారీరక వ్యాయామం మరియు యోగా ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ యోగా మరియు వ్యాయామాలు చేయడం వలన శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక ప్రశాంతత పెరుగుతుందని వివరించారు. యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని, శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు అవుతుందని తెలిపారు. అలాగే శారీరక వ్యాయామం ద్వారా ఊబకాయం, అలసట, బలహీనత వంటి సమస్యలను తగ్గించుకోవచ్చని వివరించారు.
నిత్యం యోగా మరియు వ్యాయామాలు చేయడం వలన రోగనిరోధక శక్తి పెరిగి శరీరానికి చురుకుదనం వస్తుందని, విద్యార్థినులు చదువుపై మరింత దృష్టి పెట్టగలరని తెలియజేశారు. యోగా ద్వారా శ్వాసకోశ సమస్యలు తగ్గడంతో పాటు మంచి నిద్ర అలవాటు అవుతుందని కూడా సూచించారు.
ఈ కార్యక్రమంలో సీడీపీవో ఎం. సుచిత్ర పాల్గొని బాలికల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. సూపర్వైజర్ హిమబిందు మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.
అంగన్‌వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి మరియు నసీమ పాల్గొని బాలికలకు ఆరోగ్యv పరిరక్షణ, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలపై అవగాహన పొందారు. పాటు శారీరక వ్యాయామం మరియు యోగా ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ యోగా మరియు వ్యాయామాలు చేయడం వలన శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక ప్రశాంతత పెరుగుతుందని వివరించారు. యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని, శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు అవుతుందని తెలిపారు. అలాగే శారీరక వ్యాయామం ద్వారా ఊబకాయం, అలసట, బలహీనత వంటి సమస్యలను తగ్గించుకోవచ్చని వివరించారు.
నిత్యం యోగా మరియు వ్యాయామాలు చేయడం వలన రోగనిరోధక శక్తి పెరిగి శరీరానికి చురుకుదనం వస్తుందని, విద్యార్థినులు చదువుపై మరింత దృష్టి పెట్టగలరని తెలియజేశారు. యోగా ద్వారా శ్వాసకోశ సమస్యలు తగ్గడంతో పాటు మంచి నిద్ర అలవాటు అవుతుందని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో ఎం. సుచిత్ర పాల్గొని బాలికల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి hకార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. సూపర్వైజర్ హిమబిందు మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.
అంగన్‌వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి మరియు నసీమ పాల్గొని బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వివిధ అంశాలపై అవగాహన పొందారు.

మనసులో మాట

# గోవధ నిషేధిత చట్టాలను కఠినంగా అమలు చెయ్యాలి

- పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వి హెచ్ పి సభ్యులు

**వినుకొండ, మే 26,(మనసులో మాట)**

గోవధ నిషేధ చట్టాలను అమలుపరిచి గోవధను, బహిరంగ జంతు వధను అరికట్టాలని నినదిస్తూ విశ్వహిందూ పరిషత్, హిందూ ధార్మిక సంస్థలు మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీని చేపట్టారు, వినుకొండ తహసిల్దార్ , మునిసిపల్ కమిషనర్ పోలీస్ స్టేషన్లో, వినతి పత్రాలు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,వేద కాలం నుండి నేటి వరకు గోమాతను సకల దేవతా స్వరూపంగా, గోవు,గో ఉత్పత్తులు ప్రకృతికి, మానవాళికి ఎంతో ఉపయోగపడే దేవతగా గుర్తించారన్నారు,అట్టి గోమాతను వధించటం, బహిరంగ జంతు వధ కూడా చట్టరీత్యా నేరమన్నారు, గోవధ, జంతువధ లను నేరంగా పరిగణిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1977 లోనే చేసిన చట్టం ఇప్పటికి అమలులోనే ఉందన్నారు, వినుకొండ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా ఓబయ్య కాలనీలో జరుగుతున్న గోవుల బహిరంగ వధ కు సంబంధించిన ఫోటోలు, వీడియో ఆధారాలతో సహా వినుకొండ పోలీసు శాఖకు, మున్సిపల్ శాఖ వారికి 17526 న ఫిర్యాదు చేసినప్పటికీ, కూడా నిర్భయంగా గోవధ గోమాంస అమ్మకాలు యధావిధిగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఎటువంటి గోవధ, బహిరంగ జంతువధ జరగకూడదని అన్ని ప్రభుత్వ శాఖల వారికి సర్క్యులర్ విడుదల చేసిందన్నారు, ప్రభుత్వ ఉత్తర్వులను అమలుపరచాలని కోరుతూ స్థానిక శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం నుండి గోవులను రక్షించాలని నినదిస్తూ, ప్లే కార్డులతో ర్యాలీగా అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించారు,అధికారులు సత్వరమే తగు చర్యలు తీసుకొని ఈ గోవధను అరికడతామని హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, దేవాలయ కమిటీ, సత్సంగాల సభ్యులు, మహిళలు తదితర హిందూ ధార్మిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు.




# మండుటెండలో గోవుల దాహార్తి తీరుస్తున్న త్రీ టౌన్ ట్రాఫిక్ పోలీసు అధికారి

**విజయవాడ మే 26 (మనసులో మాట)**

విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో చిన్న తొట్టె మాదిరిగా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసినప్పటికీ అందులో త్రాగునీరు లేకపోవడంతో రోడ్డు వెంబడి ఉండే గోవులు, కుక్కలు, మూగ జీవాలు త్రాగునీటి కోసం అల్లాడిపోతున్నాయి.

**విజయవాడ త్రీ ట్రాఫిక్**

సిఐ సుధాకర్ ప్రత్యేకంగా *తన ప్రాంత పరిధిలో ప్రజలకు, మూగజీవాల కొరకు తాగునీటి సౌకర్యంపై దృష్టి సారించారు. అదేవిధంగా గోవులకు, కుక్కలకు సౌకర్యం పై దృష్టి సారించి తమ సిబ్బందికి ప్రత్యేక సూచనలు చేశారు విజయవాడ త్రీ ట్రాఫిక్ ఏఎస్ఐ మెహర్ గోవులకు నీటి దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకొని స్వయంగా తనకోసం తెచ్చుకున్న త్రాగునీటి ని ఆ గోవులకు అందజేశారు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు వేసవి కాలంలో వేసవి దాహార్తిని తీర్చేందుకు ఇప్పటికే పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని తమ సిబ్బందికి ఆదేశించారు ఎన్టీఆర్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాలను ఆచరణలో అమలు పరుస్తున్న ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఇదేవిధంగా స్థానిక ప్రజలు వారి ఇంటిముందున షాపులు నిర్వహించి యజమానులు వారి షాపులు ముందున మూగజీవాలకు తాగునీటి వసతిని కల్పించి వారి మానవత్వం చాటుకోవాలని ట్రాఫిక్ సిఐ సుధాకర్ కోరారు.



# మహానాడును మహోన్నతంగా జరుపుకోవాలి..!

- టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి

**మాచర్ల: 26 మే ( మనసులో మాట)**

తెలుగుదేశం పార్టీ అధినేత, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ రథసారథి నారా లోకేష్ ఆదేశాలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచనలు మేరకు ఈ నెల 27,28 తేదీల్లో నిర్వహించే పసుపు పండుగ మహానాడును నియోజకవర్గ వ్యాప్తంగా మహోన్నతంగా జరుపుకోవాలని టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 10 క్లస్టర్ పరిధిలో సుడిగాలి పర్యటన చేసి, డిజిటల్ మహానాడు వేదికల ఏర్పాట్లును పరిశీలించి, శ్రేణులు దిశానిర్ధేశం చేశారు. ముందుగా మాచర్ల పట్టణంలోని రెండు క్లస్టర్స్ కు సంబంధించి ప్రత్తిఫ్యాక్టరీలోని శ్రీనివాస కళ్యాణ మండపం,శ్రీ రామా టాకీస్ థియేటర్, అలానే మాచర్ల మండలంలోని మరో క్లస్టర్ కు సంబంధించి BSR కళ్యాణ మండపం నందు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రెంటచింతల మండల కేంద్రంలోని మొదుగు లక్ష్మారెడ్డి కళ్యాణ మండపం నందు నిర్వహించే మహానాడు ఏర్పాట్లను పరిశీలించి, కేడర్ కు దిశానిర్ధేశం చేశారు. ఆ తరువాత కారంపూడి మండల పరిధిలోని రెండు క్లస్టర్లకు గానూ ఒప్పిచర్ల క్లస్టర్ కు సంబంధించి శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం, కారంపూడి క్లస్టర్ కు సంబంధించి శ్రీ పద్మావతి శ్రీనివాస కన్వెన్షన్ నందు మహానాడు ఏర్పాట్లను పరిశీలించి, స్థానిక నేతలకు కొన్ని సూచనలు చేశారు. అక్కడి నుంచి దుర్గి మండలంలో పర్యటించి, మండల పరిధిలో ఉన్న రెండు క్లస్టర్లకు గానూ దుర్గి క్లస్టర్ కు సంబంధించి శ్రీ సత్య సాయిబాబా కళ్యాణ మండపం, ముటుకూరు క్లస్టర్ కు సంబంధించి శ్రీ యడ్లపల్లి చంద్రమౌళేశ్వరరావు కళ్యాణ మండపం నందు నిర్వహించే మహానాడు ఏర్పాట్లను పరిశీలించి, టీడీపీ నేతలతో చర్చించారు. చివరగా మాచర్ల మండల పరధిలోని విజయపురి సౌత్ క్లస్టర్ కు సంబంధించి మాతా సరోవర్ రెసిడెన్సీ నందు నిర్వహించే మహానాడు ఏర్పాట్లను పరిశీలించి, ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పి.ఏ.సి.ఎస్ లు బలోపేతం కావాలి

**గుంటూరు, మే 26 (మనసులో మాట ):**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పి.ఏ.సి.ఎస్) బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. సహకార శాఖ కార్యకలాపాలపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుళ ప్రయోజనాల గిడ్డంగులను ఉపయుక్తంగా వినియోగించాలన్నారు. రైతులు ప్రయోజనం పొందాలని, పి.ఏ.సి.ఎస్ లకు లాభసాటిగా ఉండాలని అన్నారు. నాబార్డు నుండి రుణ రూపంలో తీసుకున్న నిధులతో నిర్మించడం జరిగిందని, కొంత సమయం తరువాత రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. పి.ఏ.సి.ఎస్ లు రుణాలు తిరిగి చెల్లించడమే కాకుండా కొంత ఆదాయం పొందగలగాలని అప్పుడే స్థిరమైన మనుగడ సాగించగలుగుతాయని అన్నారు. ఇందుకు సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా సహకార అధికారి వీరయ్య మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, నాబార్డు డి.డి.ఓ శరత్, తదితరులు పాల్గొన్నారు.



# సేకూరు చానెల్ పునరుద్ధరణ పనులు పరిశీలించిన అధికారులు

**చేబ్రోలు/ గుంటూరు, మే 26(మనసులో మాట ):**

చేబ్రోలు మండలం సేకూరు చానెల్ పునరుద్ధరణ పనులను జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా భూగర్భ జలాల శాఖ ఉప సంచాలకులు వందనం మంగళవారం సంయుక్తంగా పరిశీలించారు. జలధార జల హారతి కార్యక్రమం, ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు బాగా తక్కువగా ఉన్న గ్రామాల్లో సేకూరు ఒకటి. భూగర్భ జలాలు పెరుగుదలకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయుటకు అవకాశం ఉన్న మూడు ప్రదేశాలను గుర్తించారు. జలధార జల హారతి కార్యక్రమం, ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ తెలిపారు. వర్షా కాలం నాటికి జిల్లాలో గుర్తించి చేపడుతున్న చెరువు పనులను పూర్తి చేసి సిద్ధం చేయాలని ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భూగర్భ జలాలు పెంపుదలకు ప్రజలు భాగస్వామ్యం, సహకారం అవసరమని జిల్లా భూగర్భ జలాల శాఖ ఉప సంచాలకులు వందనం కోరారు.



# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్ద న వీరయ్య కి నివాళులర్పించిన ఎమ్మెల్సీమర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట మే 26 మనసులో మాట**

యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామం వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముద్దన వీరయ్య నిన్న స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుమారులు నగేష్ , వేణు గార్లను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసన మండలిసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్

ఈ కార్యక్రమంలో వారివెంట *పావులూరి శ్రీనివాస్ పాముల శ్రీను పావులూరి పిచ్చయ్య , కాంద్రు సాయికృష్ణ మాకినేని చంద్రశేఖర్ తదితరులున్నారు.

అలాగే అదే గ్రామంలోని *రావూరి రాముడి తల్లి కోటేశ్వరమ్మ నిన్న స్వర్గస్తులైనారు. వారి స్వగృహం వద్ద ఉన్న ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించిన శాసన మండల సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్

ఈ కార్యక్రమంలో *పావులూరి శ్రీనివాస్ పాముల శ్రీను శివనాగు గారు, చిన్న వెంకయ్య గారు, రావూరి మధుసూదన్ రావు తదితరులున్నారు.





# జూన్ చివరికి గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలి : ప్రత్తిపాటి

- అన్నిశాఖల సిబ్బంది గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలి.
- అనుకున్న సమయానికి పనులు పూర్తికాకుంటే చర్యలు తీసుకుంటాం
- రెండో దశ టిడ్కో గృహ నిర్మాణ పనుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేటమే 26 మనసులో మాట**

నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి కాకుంటే, చెప్పిన సమయానికి లబ్ధిదారులకు ఇళ్లు ఎలా అప్పగిస్తామని, వచ్చే నెలాఖరు నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన పూర్తి కావాల్సిందేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. మంగళవారం ఆయన టిడ్కో గృహ సముదాయంలో జరుగుతున్న రెండోదశ ఇళ్ల నిర్మాణపనుల్ని స్వయంగా పరిశీలించారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు పరిశీలించిన ప్రత్తిపాటి.. కొన్నిచోట్ల పనులు అసంపూర్తిగా ఉండటంపై అధికారుల్ని ప్రశ్నించారు. విద్యుత్ లైన్ ఏర్పాటులో ఎందుకు జాప్యం జరుగుతోందని ట్రాన్స్ కో సిబ్బందిని ప్రశ్నించారు. అవసరమైతే అదనపు పనివాళ్లను నియమించి అయినా పనులు జరిపించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తాగునీటి పైపులైన్ ఏర్పాటు. రోడ్ల నిర్మాణం సహా ప్రధాన పనులన్నీ అనుకున్న సమయానికి పూర్తి కావాల్సిందేనని తేల్చిచెప్పారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతూ.. పనుల్లో వేగం పెరిగేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ ఆఖరి నాటికి గృహ ప్రవేశాలు జరిగి తీరాలని, అందుకు అవసరమైన విధంగా పనుల్లో వేగం పెంచాలన్నారు. డెడ్ లైన్ ప్రకారం పనులు పూర్తికాకుంటే అధికారులపై చర్యలుంటాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఫేజ్ 2 లో నిర్మించే 1008 ఇళ్లతో పాటు.. గృహ లబ్ధిదారులకోసం నిర్మిస్తున్న దుకాణ సముదాయం, అంగన్ వాడీ భవనం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పాఠశాల భవనాల నిర్మాణాలు కూడా త్వరితగతిన పూర్తికావాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ఇకపై వారానికోసారి పనుల పురోగతిని పరిశీలిస్తానన్న ప్రత్తిపాటి.. ఆ సమయంలో టిడ్కో ఎస్ఈ తో సహా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. టిడ్కో గృహాల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట నియోజకవర్గం అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, డిఇ అబ్దుల్ రహీమ్, టిడ్కో గృహాల అధికారి రాజేష్, షాపుంజి పల్లంజి అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేళ జంతు సంక్షేమ

# చట్టాలు పక్కాగా అమలు

- మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు

**చిలకలూరిపేట మే 26 మనసులో మాట**

బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలో జంతు సంక్షేమ చట్టాలు, ప్రజారోగ్య పరిరక్షణ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు చిలకలూరిపేట పురపాలక సంఘం కమిషనర్ పి. శ్రీహరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు, మాంసం వ్యాపారులకు పలు కీలక సూచనలు చేశారు. లైసెన్స్ లేని వధ శాలల్లో గానీ, అనుమతి లేని ప్రదేశాల్లో గానీ పశువులను వధించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఒంటెలు, గోవులు, మూడు నెలల లోపు దూడలు, చూడి పశువులను వధించడం చట్టరీత్యా నేరమని, పశు వైద్య ధ్రువీకరణ తప్పనిసరని పేర్కొన్నారు.

పి సి ఏ చట్టం, 1960 నిబంధనలను ఉల్లంఘించి జంతువుల పట్ల క్రూరంగా ప్రవర్తించినా, అక్రమ రవాణాకు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పట్టణ ప్రజలందరూ నిబంధనలకు లోబడి, శాంతియుత మరియు సామరస్య వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కమిషనర్ శ్రీహరి బాబు కోరారు.



# ధృవీకరించి, అనుమతించిన జంతువులు మాత్రమే వధశాలలకు

**గుంటూరు, మే 26 (మనసులో మాట ):**

ధృవీకరించి, అనుమతించిన జంతువులు మాత్రమే వధశాలలకు తరలించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. ఈ నెల 28వ తేదీ, బక్రీద్ పండుగ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో శాంతి భద్రతలు, సామాజిక సామరస్యం, ప్రజారోగ్యం, పారిశుద్ధ్య పరిరక్షణ దృష్ట్యా జిల్లా పరిపాలన యంత్రాంగం పలు ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో అనుమతి పొందిన వధ శాలలు/వధ కేంద్రాలలో మాత్రమే జంతువుల వధ నిర్వహించాలన్నారు. తాత్కాలిక వధ శాలలు ఏర్పాటుకు మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులను సంప్రదించవచ్చని వివరించారు. పశుసంవర్ధక శాఖ ధృవీకరించిన, అనుమతించిన జంతువులను మాత్రమే వధించుటకు వధ శాలలకు తరలించాలని చెప్పారు. అనధికార వధ శాలలు, అక్రమ రవాణా, నిషేధిత జంతువుల వధ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. జిల్లాలో అనుమతించిన వధ కేంద్రాలను పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, ఇతర సంబంధిత

శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తారన్నారు. అక్రమ రవాణా, అనధికార వధలను అరికట్టేందుకు ప్రత్యేక ఆపరేషన్ బృందాలు/మల్టీ డిసిప్లినరీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పండుగ సందర్భంగా పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. మసీదులు, అనుమతించిన వధ కేంద్రాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.



**సామాజిక మాధ్యమాలపై నిఘా**

సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారాలు, వదంతులు, అభ్యంతరకర పోస్టులు ప్రచారం చేయరాదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టమని తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజల ఫిర్యాదుల స్వీకరణ కోసం మునిసిపాల్ / పోలీస్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని జిల్లా విజ్ఞప్తి చేశారు. ఎటువంటి చట్ట ఉల్లంఘనకు సంబంధించిన సమాచారము, శాంతి భద్రతలు, సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు తదితర అంశాలపై ఈ క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

1. సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ 8688831391.
2. పశు సంవర్ధక శాఖ 83330 86999.
3. గుంటూరు మునిసిపాల్ కార్పోరేషన్ 9849908363.
4. పొన్నూరు మునిసిపాలిటి 9849905834.
5. తెనాలి మునిసిపాలిటి 9849905830.
6. ఎం.టి.ఎం.సి 7093320018.
7. సబ్‌కలెక్టర్ (I/c), తెనాలి 9849904008.
8. రెవిన్యూ డివిజినల్ అధికారి, గుంటూరు 9849904006.
9. జిల్లా పంచాయతి అధికారి 9492758041.
10. సీఈఓ, జిల్లా ప్రజా పరిషత్, గుంటూరు - 9849903355.

మనసులోమాట

# పి టి డి హైయ్యర్ బస్ ఆన్ కాల్ డ్రైవర్స్ నూతన కమిటీ ఎన్నిక

**చిలకలూరిపేటమే 26 మనసులో మాట**




ఎప్పటి నుంచో పోరాడు తుంటే ఈ ఎస్ ఐ, పి ఎఫ్, జీతాలు పెంపు వంటివి వచ్చే నెలలో హైయర్ బస్ మరియు ఆన్ కాల్ డ్రైవర్స్ కు అమలు కాబోతు న్నాయని ఏ.పి.పి. పి.టి.డి.హైయర్ బస్ మరియు ఆన్ కాల్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం)రాష్ట్ర అధ్యక్షులు మాణిక్యారావు అన్నారు. స్థా నిక పండరీపురం రెండవ లైన్ సిఐ టియు కార్యాలయంలో ఏలూరు సిద్దయ్య విజ్ఞానమందిర్ లో సోమవారం సాయంత్రం జరిగిన నూతన కమిటీ పరిచయ కార్యక్రమంలో ముఖ్య అ తిథిగా పాల్గొని మాట్లాడుతూ చిల కలూరిపేటలో బాణా వతి వంశీ నాయక్ అధ్యక్షతన ఏర్పడిన నూతన కమిటీ పరిచయ కార్యక్రమంలో ఆ యన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిలకలూరిపేటలో బాణావతు వంశీ నాయక్ అధ్యక్షతన ఏర్పడిన యూనియన్ లో దావల లాజరు. వైస్ ప్రెసిడెంట్ గా,దేనువుకొండ వెంకటేశ్వర రాజు సెక్రటరీ గా,గార్లపాటి నాగేశ్వరావు జాయింట్ సెక్రటరీ,మారం రాజేష్ ట్రెజరరీగా,నక్కా నాగబాబు అసి స్టెంట్ సెక్రటరీ,గుంజి దుర్గా ప్రసాద్ అసిస్టెంట్ సెక్రటరీగా మొత్తం13 మంది కమిటీ సభ్యులతో మొత్తం 35 మంది యూనియన్ సభ్యులుండటము సంతోష మన్నారు. ఎప్పటి నుంచో పోట్లాడు తుంటే అతి త్వ రలోనే ఈఎస్ఐ, పిఎఫ్, జీతాలు పెంపు వంటి వచ్చే నెలలో అమలు కాబోతున్నా యన్నారు. ఆర్టీసీ డ్రై వర్లను కొట్టడం హీరోయిజం అను కునే ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో ఉద్యోగస్తులకు కొడితే ఎట్లా ఉం టుందో దుర్గా ప్రసాద్ ఒక మార్గ దర్శకమన్నారు. అందుకు సంబం ధించి పోరాడిన ప్రతి ఒక్కరికి అభి నందనలు తెలియ జేశారు. ఈ పోరాటంలో ముందుం డి పోరాడిన వా రిని భవిష్యత్తులో మేనేజర్ కానీ యాజమాన్యం, ఇత ర యూనియన్లు టార్గెట్ చేస్తాయ ని అందుకు ఎవరూ భయపడాల్సి న అవసరం లేదన్నారు. పోరాటాల కు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. దుర్గాప్రసాద్ను కొట్టిన వారిపై ప్రత్తిపాడు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయించడానికి సహకరించిన సిఐటియు నాయ కులకు హ్యూమన్ రైట్స్ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మరో ముఖ్య అతిథి కార్మికుల సంక్షేమానికి జి.వోలు రా వటానికి పోరాటం..వాటిని అమలు చెయ్యటానికి పోరాటం చేస్తున్నామని హైయర్ బస్ మరియ ఆన్ కా ల్ డ్రైవర్లు జీతాలు తక్కువ, పని గంటలు ఎక్కువ అని అంతే కాకుం డా రవాణా రంగంలో ప్రస్తుతం 16 గంటలు పని చేస్తున్నారని రాష్ట్ర కౌ లు రైతుల సంఘం కార్యదర్శి వై.రా ధాకృష్ణ అన్నారు. ఏ.పి.పి. పి.టి. డి. హైయర్ బస్ మరియు ఆన్ కాల్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) చిలకలూరి పేట డిపో నూతన కమిటీ పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమా న వేతనం ఎక్కడ అమలు కావడం లేదన్నారు. రవాణా రంగంలో జాగ్రత్తలు చాలా అవసరమన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం గూర్చి, డ్యూటీ అనంతరం తగినంత విశ్రాంతి అవసరమన్నారు. ప్రమాదం జరిగితే ప్రశిం చే వారు నిబంధనలు గూర్చి ఎక్క డ మాట్లా డారన్నారు. శ్రీ శక్తి పథకం మంచిదే కానీ ప్రతి ఆర్.టి.సి.కార్మి కులను ఇబ్బందులను కూడా ప్రభు త్వం యాజమాన్యం దృష్టిలో పెట్టు కోవాలని అన్నారు. కొత్త బ్రుస్తులు ఇవ్వకుండా కాలం చెల్లిన బస్సులో నే తిప్పటం ఉద్యోగస్తులను మానసిక ఒత్తిడి చేయడం మే కదాన్నారు. అందులోనూ ఎక్కువ స్టేజీలు ఆగాల్సి వచ్చినప్పుడు డ్రైవర్ కు ఉన్న సమయం చాలా ముందు స్టేజి తప్పించి కొద్దిగా ము.దుకు ఆపటం తప్పేమీ లేదని అతనిపై దాడి చేయాల్సిన అవసరం లేదన్నారు. అందు కనే అందరు కలసికట్టుగా ఉండి సమ స్యలపై పోరాటం చేయాలన్నారు. అధికార పార్టీయో ప్రత్యామ్నాయ యూనియన్ తయారు చేస్తోందని దాని వల్ల ఇతరా కార్మికులను ఇ బ్బందులు గురి చేస్తారు. అనింటిని ఎదిరించి నిలిస్తేనే కార్మికులకు న్యా యం జరుగుతుందన్నారు. 2001లో ఢిల్లీలో 13 నెలల పాటు 5 కేంద్రాల్లో లక్షల మంది రైతులు సమస్యల పై ప్రాణాలను సైతం తృణప్రాయంగా తెగించి పోరాడా రని తరువా త కేంద్రంలో ఉన్న ప్రధాని మెధి క్షమాపనలు చెప్పి చట్టాలను వెన క్కి తీసుకున్నారు. కార్మికులు పోతాడు తుంటే రైతు లు రావాలని రైతులు పోరాటాలు చేస్తుంటే కార్మికులు మద్దత్తు ఇవ్వా లన్నారు.కార్మికుల యూనియన్లను కులాల చిచ్చులు పెట్టటం ద్వారా విడగొట్టే ప్రయత్నాలు జరుతాయి. కాబట్టి వాటిన్నింటికి ఎదోర్కోవాల న్నారు. అప్పుడు తప్పక విజయం సాధించి వచ్చున్నారు...హ్యూమన్ రైట్స్ డివిజనల్ చైర్మన్ జడ.రాజే శ్వరి మాట్లాడుతూ ఏ ఒక్కరికైనా అన్యాయము జరిగితే హ్యూమన్ రైట్స్ వారి తరువున న్యాయం కో సం పోరాటం చేస్తుందని ప్రతి ఒక్క రు ఈ విషయాన్ని గుర్తించాలన్నా రు. సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లా డుతూ సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ పోరాడుదామన్నారు. ము ఖ్యంగా ఆర్టీసీలో పని చేస్తున్న డ్రై వర్ల కే కాకుండా వారి వారి ఇళ్ల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్న పోట్లాడ దామన్నారు. సిఐటియులో 32 సం ఘాలు న్నాయని ఎక్కడ ఏమైన కా ర్మికులకు అన్యాయం జరిగితే 32 సంఘాలు స్పందిస్తా యన్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు ఇదే పో రాట గుర్తు అన్నారు. ముఖ్యంగా డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, చని పో యిన వారికి మట్టి ఖర్చు లు క్రింద 5000/ వేల రూపాయ లు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి శాశ్వత కార్మికులకు వచ్చే పథకాల ను ఇవ్వాలని తదితర సమస్యల పై భవిష్యత్తులో పోరాటానికి ప్రణా ళిక సిద్ధం చేసు కుందా మన్నారు. యూనియన్ సభ్యులు అందరూ ఏ సమస్యలొచ్చిన కలసికట్టుగా ముం దుకు సాగు దమన్నారు. అనంత రం యూనియన్ కమిటీ సభ్యులు, ఇతర సభ్యులందరూ పరిచయ కా ర్యక్రమం జరిగింది. హ్యూమన్ రై ట్స్ డివిజనల్ చైర్మన్ జడ రాజేశ్వ రి కి,యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్య రావుకు శాలవ పుష్ప గు చ్ఛంతో ఘనముగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాల్ డ్రైవర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.





# గోవధ నిషేధం అతిక్రమిస్తే కఠిన చర్యలు

## మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు

**తెనాలి మే26మనసులో మాట**

స్థానిక మున్సిపల్ కార్యాలయం లో మంగళవారం సానిటరీ ఇన్స్పెక్టర్లకు,సానిటరీ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలకు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సమావేశం నిర్వహించారు. రానున్న బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని గోవధ ,ఒంటెల వద ఉన్నందున పట్టణంలో ఎక్కడ ఆవులు ఒంటెలు కోయకుండా కచ్చితంగా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా ఆవులు ఒంటెలు కోసిన, మాంసం విక్రయాలు జరిగినట్లు దృష్టికి వస్తే వెంటనే అసిస్టెంట్ కమిషనర్,ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలని,సంబంధిత వ్యక్తులకు అపరాధ రుసుము విధించడం జరుగుతుందని అన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ లతో గోవద ,ఒంటెల వద నియంత్రణకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సానిటరీ ఇన్స్పెక్టర్లు సానిటరీ సెక్రటరీలు అప్రమత్తంగా ఉండి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ గోవధ వంటివి జరగకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని అందరూ సమర్ధవంతంగా నిర్వహించాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస రావు తిరుమలశెట్టి ప్రసాద్, అనుపమ, గుమ్మడి ప్రసాద్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటరీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జంపనిలో పద్మినీ ఏకాదశి పూజలు

**వేమూరు మే26 మనసులో మాట**

మండలంలోని జంపని గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుధవారం అత్యంత పవిత్రమైన పద్మనీ ఏకాదశి పూజలను నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా శ్రీ సీతారామస్వామి వారికి ఆంజనేయ స్వామి వారికి ఉదయం పంచామృత అభిషేకం, విశేష అర్చన జరుగును. సాయంత్రం 6:30 గంటలకు శ్రీ వీరాంజనేయ స్వామి భక్త సమాజం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ స్వామివారికి రామచంద్ర ప్రభువుకు అష్టోత్తర సహస్రనామార్చన జరుపబడును తిరుమల తిరుపతి దేవస్థానం వారి దాస సాహిత్య ప్రాజెక్ట్ కుచ్చెళ్ళపాడు భజన మండలి వారిచే హనుమాన్ చాలీసా పారాయణ భజన కార్యక్రమం నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా పద్మిని ఏకాదశి పర్వదిన విశిష్టతను ప్రవచనం ద్వారా తెలియజేయడం జరుగుతుందని వివరించారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శం.. సంచలన తెలుగు దిన పత్రిక



## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ కార్యక్రమాలు

**చిలకలూరిపేటమే 26 మనసులో మాట**

సోమవారం సాయంత్రం యడ్లపాడు మండలం లో భారీవర్షాలు, ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, లైన్లు తెగుటవలన మైదవోలు, జాలాది, ఎడ్లపాడు, జగ్గాపురం, గుత్తావారిపాలెం, కారుచోల గ్రామములకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడి విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది. మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో విద్యుత్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన కొత్త స్తంభములు, లైన్లు పునరద్ధరించి సరఫరా ఇచ్చినట్లు విద్యుత్ శాఖ అధికారులు చెప్పినారు. రోహిణి కార్తె ప్రారంభం అయినందున ఏసీ లు కూలర్ వాడకం ఎక్కువగా ఉన్నందున తగినంత లోడ్ సరిపోక మా డిపార్ట్మెంట్ విద్యుత ట్రాన్స్ఫార్మర్ లో ఫ్యూజ్ లు పోవటం ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్ అవుతున్నాయని దాని వలన విద్యుత్ సరఫరా లో అంతరాయములు వచ్చుచున్నవని అధికారులు తెలిపారు ఎక్కడైనా విద్యుత్ సరఫరా లో అంతరాయములు, సమస్యలు ఉన్న యెడల ఈ క్రింది సెక్షన్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియచేయగలరు. ఏ ఇ టౌన్ 19440812329. ఏ ఇ టౌన్ 29490618804. ఏ ఇ రూరల్ చిలకలూరిపేట 9440812330. గణపవరం 9440812331. యడ్లపాడు 9440817542. ఎమర్జెన్సీ టౌన్ 1 7382996387. ఎమర్జెన్సీ టౌన్ 2 919490208725. కంట్రోల్ రూమ్ +919491052943 వారు వినియోగదారులకు అందుబాటులో ఉంటారు అని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై ఏడుకొండలు తెలిపారు.

## నిష్పాతపక్షంగా విచారణ చేయాలి సిపిఎం నాయకులు

**కొల్లూరు మే 25(మనసులో మాట):**

కొల్లూరు లో ఇరువురి మధ్య జరిగిన గొడవలను అధికారులు సమన్వయంతో పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కృష్ణమోహన్ ఓ ప్రకటనలో అన్నారు. మంగళవారం కొల్లూరులో కృష్ణమోహన్ మాట్లాడుతూ గొడవలు కాకుండా వెంటనే శాంతి కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కూడా సమన్వయం పాటించి శాంతిభద్రతలను కాపాడాలన్నారు. దళితుల పై రెచ్చగొట్టే విధంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. అతనిపై చట్టం పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారపక్షమైన టిడిపి, జనసేన నాయకులు వారి రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా సమస్య పరిష్కారం కోసం చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. అలాగే ఘటనకు సంబంధం లేని వారిపై ఇప్పటికే కేసులు పెట్టారని పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేసి వారిని తొలగించాలని కోరుతున్నామన్నారు. సిపిఎం పార్టీ మండల నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, బి సుబ్బారావు లు ఉన్నారు.

# రైతులకు ఎరువుల కార్డు

- ఎల్ నినో ప్రభావం - ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాలి

**గుంటూరు, మే 25 (మనసులో మాట ):**



జిల్లాలో రైతులకు ప్రత్యేకంగా ఎరువుల కార్డును జారీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. జూన్ మొదటి వారంలో రైతులకు పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎరువుల కార్డులో రైతు వేస్తున్న పంటకు ఎంత మేర ఎరువులు వేయాలని సూచిస్తూ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధిక పరిమితిలో యూరియా, ఇతర ఎరువులు వాడటం వల్ల రైతుకు అనవసరంగా ఖర్చు ఎక్కువ కావడమేనని తెలిపారు. అధిక పరిమితులలో వాడకం వలన పర్యావరణానికి కూడా మంచిది కాదని, అధిక దిగుబడులు కూడా వచ్చే అవకాశం లేదని వివరించారు. అభిలషణీయ పరిమాణంలో ఎరువులు వినియోగించి నాణ్యమైన పంట దిగుబడులు సాధించుటకు రైతులు సహకరించాలని కోరారు. పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించారు. పొన్నూరు, ఫిరంగిపురం, తెనాలి, మేడికొండూరు, కాకుమాను తదితర మండలాల్లో ఇంకా పంపిణీ వేగవంతం చేయాలని అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్ లో రైతు వివరాలు కేవలం 30 శాతం మాత్రమే జరిగిందని, తెనాలి, మంగళగిరి, తాడికొండ, పొన్నూరు, కొల్లిపర మండలాలు దీనిని వెంటనే మెరుగు పరచాలని ఆదేశించారు. కౌలు రైతులకు సి.సి. ఆర్.సి కార్డులు జారీ చేయుటకు వెంటనే గుర్తించి జాబితాను అప్ డేట్ చేయాలని ఆదేశించారు. ఉద్యానవన పథకాల కింద స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని, లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సంబంధిత పనులు సాధించాలని ఆదేశించారు. రాష్ట్ర సూక్ష్మ నీటి పథకం (ఏపి.ఎం.ఐ.పి) కింద లక్ష్యాలు పూర్తి చేయాలని అన్నారు.

**ఎల్ నినో ప్రభావం - ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించాలి**

ఎల్ నినో ప్రభావం వలన వర్షాలపై ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారని, దీని పట్ల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేపట్టడం వలన వాతావరణ ప్రభావానికి తట్టుకునే అవకాశం ఉంటుందని నిపుణులు తెలియజేసారని చెప్పారు. బయటి ఉష్ణోగ్రతల కంటే కనీసం 20 డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో 46,594 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేపట్టడం లక్ష్యంగా ఉందని, దీనిని పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. సంబంధిత కిట్లను వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. కాకుమాను మండలం కిట్లు పంపిణీ బాగా చేసిందని అన్నారు.

**వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.**

పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా జిల్లాకు ఖరీఫ్ కు 18,600 క్వింటాళ్ళు వరి విత్తనాలు అవసరంకాగా, ఏపి సీడ్స్ (APSEEDs), ప్రైవేట్ సంస్థల ద్వారా ఖరీఫ్ కు కావలసిన వరి విత్తనాలు జూన్ మొదటి వారంలోనే రైతులకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా నమూనాల సేకరణ జులై మొదటి వారానికి పూర్తి చేసే విధంగా వ్యవసాయ అధికారులు విత్తన నమూనాలు తీయడం జరుగుతుందని తెలిపారు. భూసారం పెంచడానికి పచ్చిరొట్ట పంట విత్తనాలు పంపిణీ ప్రారంభించి 1,639 క్వింటాళ్ళు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులోకి తేవడం జరిగిందని వివరించారు. పి.యమ్.డి.ఎస్ ( ఋతు పవనాలకు ముందుగా పొడిదుక్కి సాగు విధానం) విధానంలో జిల్లాలో 18,637 విత్తన సంచులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఖరీఫ్ 2026కు జిల్లాకు 57 వేల టన్నుల వివిధ రకాల ఎరువులు అవసరం కాగా ఇప్పటికే జిల్లాలో 63 శాతం ఎరువులు 12,588 టన్నుల యూరియా, 4,931 టన్నుల డి. ఏ. పి.,16,207 టన్నుల కాంప్లెక్స్, 1,180 టన్నుల పొటాష్, 1,464 టన్నుల సూపర్ పాస్పేట ్వెరసి 36,371 టన్నుల ఎరువులు నిల్వ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాకు ఇప్పటికే వ్యవసాయ యంత్ర పరికరాల నిమిత్తం రూ.3.04 కోట్ల మజూరు కాగా, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ ఆరంభంలోగా పరికరాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా రైతుల అవగాహన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ టి. నరసింహారెడ్డి, ఎ.పిఎం.ఐ.పి ఎల్. వజ్రశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 2030 నాటికి క్షయవ్యాధి అంతంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

- రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ రమణ

**తెనాలి మే26మనసులో మాట**



స్థానిక రైల్వే స్టేషన్ ప్లాటుఫారం నెంబర్1 నందు ఏర్పాటుచేసిన టీబి ముక్తభారత్ అభియాన్ 2.0 జన్ భాగీ దారి కార్యక్రమంలో తెనాలి రైల్వే స్టేషన్ సూపరిండెంట్ రమణ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు జరుగుతున్న క్షవ్యాధి అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం తెనాలి రైల్వే స్టేషన్ నందు ఏర్పాటు చేయటం జరిగిందని,2030 నాటికి భారతదేశంలో క్షయ వ్యాధిని అంతం చేసే విషయంలో ప్రజలందరూ ప్రయాణికులందరూ సహాయ సహకార అందించాలని తెలిపారు. టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ గాలి ద్వారా వ్యాప్తి చెందే ఈ క్షయ వ్యాధి ప్రమాదకరమైందని అయినప్పటికీ ముందస్తు పరీక్షలతో క్షయవ్యాధిని అంతం చేయొచ్చని, ప్రజలందరూ 2030 నాటికి తెనాలి పట్టణంలో క్షయ వ్యాధిగ్రస్తులు లేని పట్టణముగా ఉండేందుకు ప్రజలందరు భాగస్తులు కావాలని తెలిపారు. టీబీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లి కొండ రవికుమార్ మాట్లాడుతూ రెండు వారాల మించి దగ్గు రెండు వారాల మించి జ్వరం బరువు తగ్గిపోవటం ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆయాసం, నీరసం, శరీర ఇతర భాగాలలో వాపులు గుర్తించటం వంటి లక్షణాలలో ఏ ఒకటి ఉన్న క్షయ వ్యాధి అనుమానితులుగా గుర్తించి పరీక్ష చేయించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైల్వే చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ అనిల్ , రైల్వే హెల్త్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ జి. చైతన్య, రైల్వే ఎస్సై , రైల్వే వైద్య సిబ్బంది, హెల్త్ సిబ్బంది దిలీప్, శ్యామల,ఆశ కార్యకర్త, రైల్వే ప్రయాణికులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# స్వచ్ఛ గుంటూరుకు ప్రణాళిక సిద్ధం

**గుంటూరు మే 26 (మనసులో మాట).**



"ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ద్వారా గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతకు ప్రణాళిక సిద్ధం చేశామని గుంటూరు నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ అన్నారు. "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ద్వారా నగరంలోని పలు వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' సాధనలో భాగంగా గుంటూరు నగరాన్నిపరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరుతో నాలుగు వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణను ఈ నెల 23వ తేదీ నుండి ప్రారంభించామని తెలిపారు . మే 25, 26 తేదీల్లో నగరంలోని 20 వార్డు సచివాలయాల పరిధిలో విస్తృత స్థాయిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులు, నగర ప్రవేశ మార్గాలు, వార్డు జంక్షన్లు, బ్యాక్ లైన్లు పూర్తిస్థాయిలో శుభ్రం చేయుట జరిగిందన్నారు. అదేవిధంగా గుర్తించిన 4 గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు (GVPs) పూర్తిగా క్లియర్ చేసి పరిశుభ్రంగా మార్చడం జరిగిందని తెలిపారు. అలాగే ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త మరియు వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని, ఈ కార్యక్రమంలో ఖాళీ స్థలాల నుండి 11 టన్నుల చెత్తను తొలగించగా, రోడ్డు మార్జిన్ల నుండి 3 టన్నులు, జంక్షన్ పాయింట్ల వద్ద నుండి 1 టన్ను చెత్తను తొలగించుట జరిగిందన్నారు. ఇప్పటివరకు మొత్తం 15 టన్నుల చెత్తను లిఫ్ట్ చేయడంతో పాటు, 64 కిలోమీటర్ల రహదారులను శుభ్రం చేసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించుట జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వారి సహకారంతో గుంటూరు నగరానని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు నగర పాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని తెలియచేశారు.

# బొందులపాలెంలో భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ వేడుకలు మహా అన్నదానం

**చిలకలూరిపేటమే 26 మనసులో మాట**



పట్టణంలోని 25వ వార్డు బొందులపాలెంలో పోలేరమ్మ తిరుణాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగావు. ఈ పవిత్ర పండగను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తిరుణాల మహోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్య అతిథిగా జనసేన యువ నాయకులు 'మండలనేని చరణ్ తేజ'

ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు ,ప్రదాత మండలనేని చరణ్ తేజ విచ్చేశారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన, తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించడం జరిగింది.

**'మండలనేని'కి ఆలయ కమిటీ ఘన సత్కారం**

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మండలనేని చరణ్ తేజకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయన పేరున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రదాత , యువ నాయకుడిగా నిరంతరం ముందుంటున్న మండలనేని ని ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ , పట్టణ అధ్యక్షులు మునీర్ హాసన్, వీర మహిళ పొనుగు పార్టీ పరమేశ్వరి, జన సైనికులు, వీర మహిళలు,వార్డు ప్రముఖులు, జనసేన పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యశాఖ రూపొందించిన గోడపత్రాలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**బాపట్ల మే 26 మనసులో మాట:**




సి ఆర్ జెడ్ నిబంధనలు అనుసరించి బీచ్ లను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. సి ఆర్ జెడ్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. మత్స్యకారులు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మత్స్య శాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు.

సి ఆర్ జెడ్ నిబంధనలు అనుసరించి సముద్ర తీరం వెంబడి 200 మీటర్ల నుంచి 500 మీటర్లలోనే రిసార్ట్స్ లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలో 73 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉందన్నారు. తీర ప్రాంతం అభివృద్ధి కొరకు సి ఆర్ జెడ్ పరిధిలోని చెన్నై రాష్ట్రానికి చెందిన అన్న యూనివర్సిటీ కి సర్వేబాధ్యత అప్పగించామన్నారు. సర్వేపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. బాపట్ల జిల్లా సి ఆర్ జెడ్3 కేటగిరిలో ఉందన్నారు.

చీరాల, వెటపాలెం, చిన్నగంజాం మండలాలను బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కిందకు చేర్చాలని జిల్లా కమిటీ ఏకగ్రీవ ఆమోదంతో ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. మడ అడవులను నరకడం తొలగించడం వంటి చర్యలు నిషేధమన్నారు. ఎవరైనా అలా చేస్తే సహించేది లేదన్నారు. సి ఆర్ జెడ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పరిధిలోకి వచ్చిన 32 అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీకి పరిష్కార మార్గం చూపాలని సూచించారు. అధికారులు బాగా పనిచేయాలని, సి ఆర్ జెడ్ నిబంధనలు మేరకు తీర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె విజయ మోహన్, మత్స్య శాఖ డిడి గాలి దేముడు, వీక్షణ సమావేశం ద్వారా వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మురుగు పారేదెలా.. ?

**రెంటచింతల మే 25 మనసులో మాట**

స్థానిక బ్రహ్మయ్య బావి సెంటర్ నుంచి రెంటాల వైపు వెళ్లే రహదారి పక్కన కాలువలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి నెలలు గడుస్తున్నా తొలగించుకోవడంతో మురుగు నీరు ముందుకు కదలట్లేదు. ఫలితంగా తీవ్ర దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిచే త్వరితగతిన కాలువలు శుభ్రం చేయించి దుర్వాసన లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# అసాంఘిక శక్తులకు అడ్డా గా మండల విద్యా వనరుల కేంద్రం

**యడ్లపాడు మే 26 మనసులో మాట**

అధికారుల అలసత్వంతో అపరిశుభ్రంగా పరిసరాలు. పెరిగిన గడ్డి, కంపచెట్లు. కార్యాలయానికి ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రివేళ తాగుబోతులు, ఇతర అసాంఘిక శక్తులకు నిలయం. ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు చెత్తాచెదరాలతో అధ్వానంగా పరిసరాలు శుభ్రం చేయకుండా చోద్యం చూస్తున్న అధికారులు. మండల విద్యా వనరుల కేంద్రం సరైన పర్యవేక్షణ లేక అసాంఘిక శక్తులకు, రాత్రి వేళల్లో తాగుబోతులకు అడ్డాగా మారుతోందనే ఆరోపణలున్నాయి. నిత్యం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయోగపడాల్సిన ఈ ప్రభుత్వ కార్యాలయం నిర్లక్ష్యానికి గురికావడంతో స్థానికంగా విమర్శలు వస్తున్నాయి.సరైన రక్షణ లేకపోవడం, సాయంత్రం వేళల్లో అధికారులు అందుబాటులో లేకపోవడంతో కేంద్రం నిరుపయోగంగా మారుతోంది. కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడం, పరిసరాలు అపరిశుభ్రంగా మారడం వల్ల భవనం శిథిలావస్థను తలపిస్తోంది.రాత్రి సమయాల్లో ఈ ప్రాంగణం మద్యం సేవించేవారికి, జూదరులకు ఆవాసంగా మారుతున్నట్లు ఆరోపణలున్నాయి.ప్రభుత్వ నిధులతో నిర్మించిన విద్యా కేంద్రాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు మరియు విద్యా సంఘాలు కోరుతున్నాయి.



## నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ప్రస్తుత నీటి నిల్వ పరిస్థితి

**విజయపురిసౌత్, మే26 (మనసులో మాట):**

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ప్రస్తుత నీటి నిల్వ: 156.11 టీఎంసీ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం (ఎఫ్ ఆర్ యల్ ): 312.04 టీఎంసీ ప్రస్తుత నీటి మట్టం: దాదాపు 525 532 అడుగుల మధ్య కొనసాగుతోందిగరిష్ట నీటి మట్టం: 590 అడుగులుప్రస్తుత ఇన్‌ఫ్లో : 0 క్యూసెక్కులు (ఎగువ నుండి వరద రాక లేదు)ప్రస్తుత అవుట్‌ఫ్లో : 900 క్యూసెక్కులు త్రాగునీరు మరియు ఇతర అత్యవసర అవసరాల కోసం విడుదల చేస్తున్నారు.



## రీ సర్వేపై పౌరుల స్పందన మెరుగుపడాలి

**గుంటూరు, మే 26(మనసులో మాట ):**

జిల్లాలో రీ సర్వేపై పౌరుల స్పందన మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. తహసీల్దార్లు, సర్వేయర్ లు, వి.ఆర్.ఓ లతో రీ సర్వే అంశాలపైన, ప్రజల స్పందనపైనా ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ వచ్చిన వెంటనే 24 గంటలలోగా ఫార్మేషన్ నోటీస్ జెనరేట్ చేయాలన్నారు. పిర్యాదుదారుతో మాట్లాడి, నోటీస్ అందించాలని ఆదేశించారు. రైతులకు ఓటిపి అడుగుతున్నారని, అయితే ఎందుకు అడుగుతున్నారో చెప్పడం లేదని, ఈ పద్ధతి మారాలని స్పష్టం చేశారు. నోటీస్ 24 గంటలలో అందజేయాలని చెప్పారు. పిర్యాదుదారు ఇంటి దగ్గర లేకపోతే వాట్సాప్ చేసి, ఆ విషయాన్ని తెలియజేయాలన్నారు. 15 రోజుల నోటీస్ కాలంలో రికార్డు పక్కాగా నెలకొల్పాలని, డాక్యుమెంట్లపై స్పష్టమైన అవగాహన కల్పించి అవసరమగు పత్రాలు తీసుకొని సమర్పించాలని ఆదేశించారు. పిర్యాదుదారు అర్జీని తిరస్కరిస్తే దానికి కారణాలు వీ.ఆర్.ఓ వివరించాలని ఆదేశించారు. పిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. వీ.ఆర్.ఓ సంతకం ఉండాలని డిజిటల్ అసిస్టెంట్ బలవంతం చేస్తూ జాప్యం చేస్తున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయని, ఇకపై అటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### గోవుల అక్రమ రవాణా, గోవధపై కఠిన చర్యలు

## పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు

- బక్రీద్ నేపథ్యంలో పల్నాడు జిల్లా వ్యాప్తంగా హై అలర్ట్
- 20 ప్రాంతాల్లో జాయింట్ చెక్‌పోస్టులు.. డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘా
- రెచ్చగొట్టేలా సోషల్ మీడియా పోస్టులు పెడితే జైలుకే-ఎస్పీ హెచ్చరిక



**నరసరావుపేట మే 26 (మనసులో మాట)::**

రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని పల్నాడు జిల్లాలో పశువుల అక్రమ రవాణా, గోవధ, జంతు హింస మరియు అనుమతులు లేని అక్రమ వధశాలల నిర్వహణపై ఉక్కుపాదం మోపనున్నట్లు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి ఇటువంటి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో జంతు సంక్షేమ పరిరక్షణతో పాటు శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా జంతు హింస నిరోధక చట్టం (PCA Act, 1960) మరియు గోవధ నిషేధ చట్టాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని, అదే సమయంలో నిఘా వర్గాలను సైతం అప్రమత్తం చేశామని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా సరిహద్దులు, ముఖ్య కూడళ్ల వద్ద నిఘాను పటిష్టం చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 20 ఆయా ప్రదేశాలలో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు, ది.27.05.2026 (బుధవారం) ఉదయం నుండి ది.28.05.2026 (గురువారం) అర్ధరాత్రి వరకు ఈ చెక్‌పోస్టులు నిరంతరాయంగా పనిచేస్తాయి. ఈ చెక్‌పోస్టులలో కేవలం పోలీసులు మాత్రమే కాకుండా పోలీస్, వెటర్నరీ, రెవెన్యూ మరియు యానిమల్ హస్బెండరీ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తారు. ముఖ్య రహదారులు, గ్రామీణ మార్గాలు, అంతర్‌జిల్లా సరిహద్దు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు,ముఖ్యంగా రాత్రి వేళల్లో అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించినట్లు ఎస్పీ వివరించారు. అక్రమ రవాణా, గోవధను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సీసీ కెమెరాల నెట్‌వర్క్‌తో పాటు, మొబైల్ పెట్రోలింగ్ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా ఉంచుతామన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులతో శాంతి కమిటీ (Peace Committee) సమావేశాలు నిర్వహించి, మత సామరస్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గోవుల అక్రమ రవాణా లేదా గోవధ పేరుతో ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం, మత సామరస్యానికి భంగం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) వంటి సోషల్ మీడియా వేదికలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, వివాదాస్పద వీడియోలు పోస్ట్ చేసినా లేదా ఫార్వర్డ్ చేసినా సైబర్ క్రైమ్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా పశువుల రవాణా, గోవధ లేదా అనుమతి లేని వధశాలలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే తక్షణమే డయల్ 112 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు. పల్నాడు జిల్లా ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి, జిల్లాలో శాంతిభద్రతలు, సామాజిక సామరస్యం కాపాడాలని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

## ప్రథమఆంధ్ర మహాసభల 113వ వార్షికోత్సవ వేడుకలు

**బాపట్ల మే 26 మనసులో మాట:**



ఆంధ్రోద్యమం బాపట్లనే పురుడు పోసుకుంది. ఆంధ్రుల స్వరాష్ట్ర వాంఛకు ఇక్కడే బీజం పడిందని మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి చెప్పారు. మంగళవారం టౌన్ హాల్లో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో జరిగిన ప్రథమఆంధ్ర మహాసభల 113వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు.1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభ నాలుగు దశాబ్దాల ఆంధ్రోద్యమానికి నాంది పలికింది. తెలుగువారి ఐక్యతకు అది వూతమిచ్చింది. టౌన్ హాల్ లో జరిగిన మహాసభలు భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు శ్రీకారం చుట్టాయి.. ఈ విధంగా బాపట్ల సభలు ఆంధ్రప్రదేశ్ అవతరణకు పునాదిగా నిలిచాయనీ చెప్పారు. . ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ,అంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనకు కూడా ఇక్కడే బీజం పడిందని చెప్పారు. మహాసభ విజ్ఞప్తి మేరకు 1926 లో నెలకొల్పబడిన ఆంధ్రా విశ్వవిద్యాలయం ఈ ఏడాది శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్నదని పేర్కొన్నారు.

ప్రథమాంధ్ర మహాసభ 113వ వార్షికోత్సవాలలో భాగంగా శతాబ్ది ఉత్సవాల స్థూపం వద్ద తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 'మా తెలుగు తల్లి'గేయాన్ని ఆలపించారు. ప్రజా సంఘాల ఐక్య వేదిక కరపత్రాలను కమిషనర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, జన విజ్ఞాన వేదిక నాయకులు కోట వేంకటేశ్వర రెడ్డి, సీనియర్ సిటిజన్స్ సంఘ నాయకులు జి వి బ్రహ్మం, కాగిత శ్రీ హరిరావు, మానవతా సంస్థ నాయకులు గురజాల శ్రీనివాస రావు, జి శాంతారామ్, కరణం రవీంద్రబాబు, వంకాయలపాటి హరిబాబు, సూరిబాబు,రవికుమార్, వాసుదేవరావు నేచర్ వెల్ఫేర్ క్లబ్ నాయకులు ఆవల వెంకటేశ్వర్లు. భగవాన్ ప్రసాద్, ఇంపాక్ట్ క్లబ్ నాయకులు జయం వరబాబు, భార్గవ రెడ్డి, డా. ఐ. శ్రీనివాసరావు, నాగ మనోహర్ లోహియా ,న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**బాపట్ల మే 26 మనసులో మాట:**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డు యాదవపాలెం ప్రాంతంలో నిర్వహించిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని రహదారులు, కాలువలు పూర్తిస్థాయిలో శుభ్రపరిచే పనులు చేపట్టారు.కమిషనర్ జి.రఘునాధ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కమిషనర్ స్వయంగా దగ్గరుండి పరిశీలించి, పారిశుద్ధ్య పనులు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. కాలువల్లో చెత్త నిల్వ ఉండకుండా తరచూ శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్.యస్.అర్.కృష్ణా రెడ్డి,పట్టణ ప్రణాళిక అధికారి యస్.మల్లికార్జున రావు.శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామ కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధిత రైతులకు మాజీ సైనికుల చేయూత హర్షణీయం

- రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**బాపట్ల మే 26 మనసులో మాట :**



బాపట్ల పట్టణం మున్నంవారి పాలెం గ్రామంలో అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయిన రైతులు కుమ్మరి శ్రీనివాస రెడ్డి, బత్తుల లక్ష్మి ల పూరిళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పరిశీలించి విచారాన్ని వ్యక్తపరిచారు. ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అవ్వటంతో సర్వం కోల్పోయిన రైతులను ఆదుకొని అండగా నిలబడాలి అనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం లో భాగమైన బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం లోని మాజీ సైనికుల తరపున తక్షణ ఆర్థిక సహాయం కింద Rs 24,000/ వేలు (ఇరవై నాలుగు వేల రూపాయలను) బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి తో కలిసి బాధితులకు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, అగ్ని ప్రమాదంతో ఇల్లు, ఇల్లుతో పాటు ఎడ్ల బండి గిత్తలు అమ్మగా వచ్చిన మూడు లక్షల రూపాయల నగదు కూడా దగ్ధమైన రైతు కుమ్మరి శ్రీనివాస రెడ్డి అంజమ్మ దంపతుల కు Rs 14,000/ (పద్నాలుగు వేల రూపాయలు) అదేవిదంగా ఇల్లు పూర్తిగా కాలిపోయి నష్ట పోయిన రైతు బత్తుల లక్ష్మి కి Rs 10,000/ (పది వేలు) రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సైనికుల తరపున అందించినట్లు తెలియ జేసి, అగ్ని ప్రమాదం వలన నష్ట పోయి కష్టాలలో ఉన్న పేద రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ప్రతి ఒక్కరి పై ఉంది అని విజ్ఞప్తి చేశారు. మనసు కలిగిన ప్రతి ఒక్కరూ, సర్వం కోల్పోయిన నిరుపేద రైతు కుటుంబాలకు సహాయం అందించాలని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల పట్టణం మరియు బాపట్ల పరిసర ప్రాంతాల ప్రజలను, నాయకులను, ప్రజా సంఘాలను, ప్రజా ప్రతినిధులను మరియు స్వచ్ఛంద సేవా సంస్థల వారిని కోరారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, అప్రమస్స్ రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు బసివి రెడ్డి, అడే కిషోర్, మున్నంవారిపాలెం గ్రామ పెద్దలు మారుబోయిన ప్రసాద రెడ్డి, నాయుడు జాలి రెడ్డి, నాయుడు మల్లికార్జున రెడ్డి, శేష రెడ్డి, అక్కి సురేష్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# బాపట్ల టిడిపి పట్టణ అధ్యక్షుడిగా మందపాటి

- పార్టీకి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తకు గుర్తింపు

**బాపట్ల మే 26 మనసులో మాట:**

తెలుగుదేశం పార్టీకి ఎన్నో దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందించిన సీనియర్ నాయకుడు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ నాటక పరిషత్ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులవడం పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. పార్టీ ఆవిర్భావ దశల నుంచే ఒకే జెండాను మోస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన ఆయనకు ఈ పదవి దక్కడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కలిగిస్తోంది. బాపట్ల పట్టణంలో రెండు దశాబ్దాల తర్వాత తెలుగుదేశం పార్టీ 30 వేల భారీ మెజార్టీతో అధికారంలోకి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు గుర్తుచేస్తున్నారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన చూపిన పట్టుదల ప్రత్యేకంగా నిలిచిందని అభిప్రాయపడుతున్నారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ, సమర్థ నాయకత్వాన్ని ముందుకు తీసుకువస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నిర్ణయం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.నిబద్ధత కలిగిన నాయకులకు బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు .ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, అభిమానులు మందపాటి ఆంద్రేయ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో బాపట్ల పట్టణంలో పార్టీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



# గోవధ చట్టరీత్యా నేరం - పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- బక్రీద్ పండుగ నేపథ్యంలో మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులపై ప్రత్యేక నిఘా
- 26 ప్రత్యేక బృందాలు, 4 క్విక్ రియాక్షన్ టీమ్‌లు ఏర్పాటు
- జిల్లా సరిహద్దుల్లో 6 ప్రాంతాల్లో విస్తృత వాహన తనిఖీలు
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్

**బాపట్ల మే 26 మనసులో మాట:**

చట్టవిరుద్ధంగా మూగజీవాల అక్రమ రవాణా, అలాగే వధించడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ నెల 28న జరగనున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో బాపట్ల జిల్లాలో మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులు జరగకుండా పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపట్టిందన్నారు.బాపట్ల జిల్లాలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్‌ను నోడల్ అధికారిగా నియమించి, పోలీస్ శాఖతో పాటు పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలు, చెక్‌పోస్టులు, టోల్ గేట్లు, ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. అనుమానాస్పద వాహనాలను పూర్తిగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా మూగజీవాలను తరలించడం, అనుమతులు లేకుండా రవాణా చేయడం, జంతు హింసకు పాల్పడడం లేదా నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనలు, కోర్టు మార్గదర్శకాలు మరియు జంతు సంరక్షణ చట్టాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి, అనుమానాస్పద రవాణా లేదా అక్రమ కార్యకలాపాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని భౌతిక దాడులకు పాల్పడితే, అలాంటి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బాపట్ల జిల్లాలోని ప్రతి మండలంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సబ్‌డివిజన్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యాలయంలో కూడా క్యూఆర్టీ (క్విక్ రియాక్షన్ టీమ్) బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 26 ప్రత్యేక బృందాలు, 4 క్యూఆర్టీ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు. జిల్లా సరిహద్దులతో పాటు జాతీయ రహదారులలోని టోల్ ప్లాజాల వద్ద విస్తృత వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందినప్పుడు, పశు సంరక్షణ కార్యకర్తలు పోలీసులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారానే వెళ్లి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత సామరస్యానికి భంగం కలగకుండా పండుగలు ప్రశాంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయాలని, అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా ఉంచి ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

# ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం





**తాడికొండ,మే 26(మనసులో మాట):** మండల కేంద్రమైన తాడికొండ శివాలయం వీధి నందు గల తాడికొండ భవాని పీఠం మరియు ఎస్ ఎస్ డాటర్స్ సుగుణ శర్మ డాటర్స్ వారి ఎస్ ఎస్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక యూనియన్ బ్యాంక్ వద్ద మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ జయ ప్రకాశ్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భవాని పీఠ కార్యదర్శి ఎస్. ఎస్ ఈవెంట్స్ కు చెందిన శ్రీమతి శర్వాణి, భవాని పీఠ వేద పండితులు బాలాజీ శర్మ, పీఠ సభ్యులు నాగమణి,లక్ష్మి పుర ప్రముఖులు కాలిశెట్టి శంకర్రావు,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకి పంపిణీ



**పెదకాకాని, మే 26. మనసులో మాట:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్స నిమిత్తం ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తెలిపారు. మండల పరిధిలోని నంబూరు, తక్కెలపాడు,ఉప్పలపాడు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మూడు చెక్కులను రూ. 1,80,412 రూపాయల మొత్తాన్ని మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం సహాయం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు,పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తక్కెలపాడు గ్రామ అధ్యక్షుడు ఆలపాటి సంపత్తో, పర్తి సంజు , మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం చట్టరీత్యా నేరం.. సమాచారమిస్తే '1098' లో వివరాలు గోప్యం!





**నరసరావుపేట మే 26 (మనసులో మాట):** సమాజంలో బాలికల సాధికారత, వారి ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా నరసరావుపేట ప్రాజెక్టు పరిధిలోని బరంపేట సెక్టార్1, క్రిస్టియన్ పాలెం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం 'కిశోర వికాసం' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. కిశోర బాలికల్లో సామాజిక అంశాలపై చైతన్యం నింపడమే లక్ష్యంగా జరిగిన ఈ అవగాహన సదస్సుకు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ కాంతకుమారి,డీసీపీఓ శౌరి రాజు ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాంతకుమారి కిశోర బాలికలను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.ప్రస్తుత ఆధునిక కాలంలో బాలికలు సెల్‌ఫోన్లను అతిగా ఉపయోగించడం వల్ల ఎదురవుతున్న తీవ్రమైన అనర్థాలను, మానసిక దుష్ప్రభావాలను ఆమె కళ్లకు కట్టినట్లు వివరించారు. సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల జీవితాలు ఎలా చిన్నాభిన్నం అవుతున్నాయో తెలియజేస్తూ, వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని నిత్యం శారీరక వ్యాయామం,యోగా చేయడం ద్వారా శారీరక,మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని చక్కని అవగాహన కల్పించారు. అనంతరం డీసీపీఓ శౌరి రాజు మాట్లాడుతూ నిరంతర పరిశుభ్రత క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పిల్లలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సదస్సులో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎస్.కె.గౌసియా, న్యూ ఎడ్యుకేషనల్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ (నీడ్స్) ఎన్జీఓ ప్రతినిధులు కోఆర్డినేటర్ రామ చంద్ర, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలను సమాజం నుండి పూర్తిస్థాయిలో అరికట్టాలని పిలుపునిచ్చారు. చట్టప్రకారం ఆడపిల్లలకి 18 సంవత్సరాలు, మగపిల్లలకి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని వారు భరోసా ఇచ్చారు. సమాజంలో మార్పు కోసం ఎంతో అర్థవంతంగా జరిగిన ఈ విశేష కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎస్.కె. గౌసియా, 'నీడ్స్' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు, పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# బైక్ చోరీ ఘటనలో ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని బాధితుడి ఆవేదన





**వేటపాలెం మే 26 మనసులో మాట:** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం వేటపాలెం సెంట్రల్‌లో జరిగిన బైక్ చోరీ ఘటనలో ఇప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని బాధితుడు వక సాయి భగవాన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. గత 7 రోజుల క్రితమే వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు కేసు నమోదు చేసి సరైన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికే రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని తెలిపారు. అమరావతి డిజిటల్ ఎదురుగా పార్క్ చేసిన AP 39 AL 1901 నంబర్ గల బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తి అపహరించుకొని వెళ్లిన ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ కూడా ఉన్నప్పటికీ విచారణ నత్తనడకన సాగుతోందని బాధితులు వాపోతున్నారు. "సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుంది.. ఎప్పుడు దొరుకుతుంది" అంటూ పోలీసుల నిర్లక్ష్యంపై బాధితుడు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు కూడా ఈ ఘటనపై త్వరితగతిన చర్యలు తీసుకుని బైక్‌ను గుర్తించి బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# 33 కేవి లైను ఎత్తు పెంచుటకు భారీ మొత్తంలో డబ్బులు వసూళ్లు...

- **కారంపూడి విద్యుత్ శాఖలో పాతుకుపోయిన బ్రోకర్ వ్యవస్థ.**

**కారంపూడి, మే 26, (పల్నాడు జిల్లా) మనసులో మాట:**




పిడుగురాళ్ల 33 కెవి లైన్ కారంపూడి లోని కాష్టాల గడ్డ, ఎస్టి ఎస్సి కాలనీ, ఇందిరానగర్ కాలనీలో నుండి కారంపూడి 33/11 కె.వి ఉపకేంద్రం వరకు వస్తుంది. అయితే ఈ లైను గతంలో 66 కె.వి లైన్ గా వేసి దానిని ప్రస్తుతం 33 కెవి లైన్ గా మార్చి పిడుగురాళ్ల నుండి మాచర్ల వరకు ఉన్న అన్ని సబ్ స్టేషన్ల లో స్టాండ్ బై సప్లై కోసం ఉంచుకోవడం జరిగుతుంది. అయితే ఈ లైను బాగా క్రిందగా ఉండుట వలన, పదేపదే ప్రమాదాలు జరుగుతున్నందున ఈ కాలనీల వాసులు అందరూ గృహాల మధ్యలో ప్రమాద భరితంగా ఉన్న 33 కెవి లైన్ ను తొలగించి సురక్షిత ప్రాంతాల్లో వేయవలసిందిగాను, ప్రమాదాల బారి నుండి మా కాలనీల వాసులను కాపాడవలసిందిగా పదే పదే ఉన్నతాధికారులకు మొర పెట్టుకోవటం జరిగిందని ఈ మూడు కాలనీలవాసులు చెప్తున్నారు. దీనిని అదునుగా తీసుకున్న బ్రోకర్ వ్యవస్థ మేము పనిచేపిస్తామని అధికారులు భారీ మొత్తంలో డబ్బులు అడుగుతున్నారని మీరు పెట్టుకుంటే మేము చేపిస్తామంటూ బయలుదేరారు. ఈ మూడు కాలనీలలో కాలక్రమేణా ఆర్థికంగా నిలదొక్కుకున్నవారు కూడా ఉన్నారు. వారు తాము ఊహించుకున్న విధంగా తమ గృహాలు నిర్మించుకోవాలంటే ఈ 33 కెవి లైన్ ప్రమాదకరంగా ఉండటంతో ఆ ఆలోచనలు మానుకొని,ఇరుకు నివాసాలలోనే ఉంటున్నారు. ఈ అవసరాన్ని అందిపుచ్చుకున్న బ్రోకర్ వ్యవస్థ లో ఉన్న మాచర్ల రూరల్ సెక్షన్ లో విధులను నిర్వహిస్తూ అనునిత్యం తన వ్యాపారాలను చూసుకుంటూ కారంపూడి లోనే ఉంటున్న విద్యుత్ శాఖకు సంబంధించిన ఉద్యోగి ఒకరు, కారంపూడి విద్యుత్ శాఖలో ఎప్పటినుండో కాంట్రాక్ట్ వ్యవస్థలో పాతుకుపోయిన వ్యక్తులలో ఒకరు, కారంపూడి విద్యుత్ శాఖకి సంబంధించిన మరొక వ్యక్తి కలసి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, కొంతమందిని రెండు లక్షల నుండి 5 లక్షల వరకు కూడా అడుగుతున్నారని ప్రచారం జరుగుతుంది. వీరు డబ్బులు అడగటం కూడ ప్రస్తుతం బాగా క్రిందకి ఉన్న లైన్ను పైకి సుమారుగా 30 అడుగుల వరకు ఎత్తు లేపడం వరకే పని చేపిస్తాము, పూర్తిగా లైనును తీసివేయటం జరగదని చెప్తున్నారు. వీరు చెప్పిన మాటలకు అనుగుణంగానే ఈ లైనులో 12 మీటర్ల పోల్స్ ఎత్తి లైన్ పైకి వెళ్లే విధంగా అంచనాలు తయారు చేయించి, వాటిని మంజూరు చేయించడం కూడా జరిగినదని, పనికి సంబంధించిన సామాగ్రి అంతా డిపార్ట్మెంట్ ద్వారా తెచ్చామని, మీరందరూ డబ్బులు ఇస్తే పని మొదలు పెడతామని చెప్తున్నారని ప్రచారం జరుగుతుంది. కొంతమంది వద్ద ఇప్పటికే భారీ మొత్తంలోనే డబ్బులు వసూలు చేశారని ఇంకా కొంతమందిని రెండు లక్షలు నుండి 5 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారని బాగా ప్రచారం జరుగుతుంది. అయితే ఎక్కడో విధులు నిర్వర్తించవలసిన విద్యుత్ శాఖ ఉద్యోగి ఇక్కడే శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని, తమ వ్యాపారాలను చేసుకుంటూ, అక్కడ తన విధులను వేరొకరు నిర్వహించినందుకు వారికి కొంత డబ్బును ఇస్తూ కారంపూడి లోనే తిష్ట వేసి,ఇలాంటి బ్రోకర్ పనులను నిర్వహిస్తున్నారని కారంపూడి పట్టణ ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు.

ఇదే పద్ధతిలో మాచర్ల రోడ్డులోని వేరొక ప్రాంతంలో కూడా ఇలాగే భారీ మొత్తం వసూలు చేసుకుని 33 కెవి లైన్ ని మార్చివేశారని, దానిని ఉదాహరణగా చూపించి 33 కెవి పిడుగురాళ్ల లైన్ను మార్పిస్తామని చెప్పి, భారీ మొత్తంలో వసూలు చేసుకుంటున్నారని విమర్శిస్తున్నారు. కారంపూడి మండలంలో ఈ బ్రోకర్లు మాట పెడచెవిన పెట్టి, ఆఫీసులకు వెళ్లిన ప్రయోజనం ఉండదని వీరే అధికారుల వద్దకు వెళ్లి కొర్రీలు పెట్టి పనిచేయకుండా చేస్తున్నారని ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఎమ్మార్వో ఆఫీస్ లో ఇచ్చే వోల్టా సర్టిఫికెట్ నుండి మొదలుకొని క్రొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసే వరకు ఆ రైతుల అవసరాలను బట్టి మొత్తంగా కాంట్రాక్టు లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు డిమాండ్ చేసి రైతుల ముక్కులు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని కారంపూడి మండలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కావలసిన రైతులు గగ్గోలు పెడుతున్నారు. యధా రాజా తథా ప్రజా అన్నట్టు ప్రభుత్వాలు మారిన ఇక్కడ దోపిడీ వ్యవస్థలు మాత్రం మారటం లేదని, బ్రోకర్ వ్యవస్థ లేనిదే కారంపూడి మండలంలో పనులు జరగడం లేదని రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ వీరిని లెక్క చేయక మండల విద్యుత్ అధికారులు తమ బోరుకు విద్యుత్ కనెక్షన్ కొరకు, ట్రాన్స్ఫార్మర్ కొరకు అర్జీ పెట్టుకున్న రైతుల వద్దకు పరిశీలనకు వెళ్లిన అధికారులపై ఈ బ్రోకర్ వ్యవస్థ తమ వాదిమావంగతుల తో దొంగ ఫిర్యాదులను పెట్టించి ఆ అధికారులను నానా రభస చేసి వారికి అనుగుణంగా మలుచుకుంటారని కారంపూడి మండల ప్రజలు ఆ బ్రోకర్ వ్యవస్థ పై ఆగ్రహావేశాలతో ఉన్నారు.

అసలు ఈ మూడు కాలనీవాసుల బాధలు తమ ఇళ్లపై నుండి హై టెన్షన్ లైన్లు వెళుతూ మాకు ప్రమాద భరితంగా ఉందని ఉన్నతాధికారులకు గత 12 సంవత్సరాలుగా మొరపెట్టుకుంటున్న పట్టించుకున్న నాథుడే లేదని, ఇప్పుడు బ్రోకర్ వ్యవస్థ రంగంలోకి దిగగానే ఆగమేఘాలపై ఈ హై టెన్షన్ లైన్ ను 12 మీటర్ల ఎత్తు స్తంభాల ద్వారా పైకి లేపుతామని దాదాపుగా 50 లక్షల వరకు ఖర్చు అవుతుందని అందరికీ భారీ మొత్తంలోనే పడతాయని చెప్పి ఆగమేఘాలపై ఎత్తు పెంచే అంచనాలను మంజూరు చేయించుకుని వచ్చారని, ఇప్పుడు మమ్ములను డబ్బులు ఇస్తేనే పని మొదలు పెడతామని ఇబ్బంది పెడుతున్నారని, మేము ప్రభుత్వానికి, విద్యుత్ శాఖకు మా గృహాల మధ్య నుండి, గృహాల మీదుగా వెళుతున్న హై టెన్షన్ లైన్ ను తొలగించవలసిందని కోరుకుంటూ ఎన్నోసార్లు అర్జీలు పెట్టుకుంటే, ఇప్పుడు వచ్చి ఆ లైన్ ని మేము తీసివేయలేము కానీ ఎత్తు పెంచుతామని డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఇలాంటి బ్రోకర్ వ్యవస్థలో పాలు పంచుకుంటున్న తమ సిబ్బందిపై కూడా చర్యలు తీసుకొని మాకు ప్రమాద భరితంగా, ప్రాణాపాయంగా ఉన్న ఈ లైన్ ను మా కాలనీలో నుండి తొలగించవలసిందిగా ఎస్సీ, ఎస్టీ వాసులు కోరుకుంటున్నారు.

## తల్లిదండ్రులు లేని పేదింటి ఆడపిల్లకు అండగా బిజేపి నేత

**నందిగామ మే 26 మనసులో మాట:**



పెళ్లికి రూ.10,000 ఆర్థిక సహాయం మధిర గ్రామ నివాసి షేక్ గౌసియాకు చేయూతనిచ్చిన షేక్ సైదా "కట్నం లేకుండా పెళ్లికి ముందుకొచ్చిన వరుడికి అభినందనలు" "ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ" అని నిరూపిస్తూ బిజెపి నేత షేక్ సైదా మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయి చుట్టాల ఇంట్లో పెరుగుతున్న పేదింటి యువతి షేక్ గౌసియా వివాహానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన గౌసియా బంధువుల సంరక్షణలో పెరిగింది. పెళ్లి వయసు రావడంతో కట్నకానుకలు ఇచ్చే స్థోమత లేకపోవడంతో కుటుంబం ఆందోళన చెందింది. ఈ విషయం తెలుసుకున్న బిజెపి నేత షేక్ సైదా వెంటనే స్పందించి రూ.10,000 ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబంలో ధైర్యం నింపారు.బిజెపి నేత షేక్ సైదా "గతంలోనూ.ఎంతోమంది పేదలకు నాకు చేతనైన సహాయం చేశాను.ముందుముందు కూడా ఇలాంటి సేవలు కొనసాగిస్తాను. ఆర్థికసహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంది. ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం చేయడానికి ముందుకు రావాలి" అని షేక్ సైదా పిలుపునిచ్చారు. "కట్నం, కానుకలు ఆశించకుండా తల్లిదండ్రులు లేని ఆడపిల్లను పెళ్లి చేసుకోవడానికి ముందుకు వచ్చిన పెళ్లి కొడుకును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇలాంటి యువతే సమాజానికి ఆదర్శం" అని సైదా ప్రశంసించారు. "కులం, మతం చూడకుండా ఆపదలో ఉన్నవారికి సైదా ఎప్పుడూ అండగా నిలుస్తారు. ఈ సాయంతో గౌసియా, స్థానికులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి సైదా మాట్లాడుతూ. సమాజ సేవే లక్ష్యం పేదింట్లో కూడా గొప్పగా చదివే వారు ఉంటారు. ఆర్థిక సహాయం కోల్పోవడం వల్ల మంచి చదువులను కోల్పోతున్నారు. చదువులో ఒకసారి సహాయం చేస్తే వాళ్లే ఉన్నత స్థాయికి వెళ్లి మరొకరికి సాయం చేస్తారని ఆలోచన నిజమైన సేవ అని అన్నారు యువత కూడా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని పిలుపునిస్తున్నాను. ఈ సందర్భంగా యువతి బిజెపి సైదా కు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్ మార్జిన్ స్థలంలో నిర్మాణంపై వివాదం






**చీరాల రూరల్ మే 26: (మనసులో మాట):**

బాపట్ల జిల్లా చీరాల మండలం సాల్మన్ సెంటర్ గ్రామపంచాయతీ పరిధిలోని మీసేవ కేంద్రం సమీపంలో ఉన్న స్థలంపై వివాదం నెలకొంది. ఆ స్థలానికి ఊటుకూరు శాంతకుమారి, ఆమె భర్త వెంకటేశ్వర్లు హక్కుదారులమని పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా ఆ స్థలం తమ ఆధీనంలోనే ఉండి వినియోగించుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఆ ప్రదేశంలో రాత్రి వేళల్లో కొంతమంది అసాంఘిక వ్యక్తులు మద్యం సేవిస్తూ మద్యం సీసాలు, గ్లాసులు పడేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గమనించిన స్థానికులు, ఇరుగుపొరుగు వారు స్థలాన్ని భద్రపరిచే చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. దీంతో తాత్కాలికంగా స్థలం చుట్టూ కంచె లేదా గోడ నిర్మించాలని నిర్ణయించుకున్నామని బాధితులు తెలిపారు. అయితే నిర్మాణ పనులు ప్రారంభించిన సమయంలో గ్రామ పంచాయతీ సిబ్బంది అక్కడికి చేరుకుని, ఆ ప్రదేశంలో హెల్త్ కేర్ సెంటర్ నిర్మించనున్నట్లు చెబుతూ పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, "మూడు దశాబ్దాలుగా మా ఆధీనంలో ఉన్న స్థలంపై ఇప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేయడం సరైంది కాదు. ఇది ఆర్అండ్బీ రోడ్ మార్జిన్‌కు సంబంధించిన స్థలం అయితే అక్కడ శాశ్వత నిర్మాణం ఎలా చేపడతారు?" అని ప్రశ్నించినట్లు తెలిపారు. తమ ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండా పనులను నిలిపివేశారని ఆరోపించారు.

ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని ఊటుకూరు శాంతకుమారి, వెంకటేశ్వర్లు కోరుతున్నారు.

# అనుమతులు లేకుండా వేపచెట్టును నరికివేత.. ప్రజల ఆగ్రహం



**చీరాల రూరల్ మే 26: (మనసులో మాట):**

బాపట్ల జిల్లా చీరాల రూరల్ దేవంగపురి గ్రామపంచాయతీ పరిధిలోని బ్రాందీ షాప్ పక్కన ఉన్న సుమారు 20 ఏళ్ల పురాతన వేపచెట్టును విద్యుత్ లైన్ల పనుల పేరుతో అనుమతి లేకుండా నరికివేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను మాత్రమే తొలగించకుండా, పూర్తిగా నీడనిచ్చే పెద్ద వృక్షాన్ని నరికి వేయడం బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. మండుతున్న ఎండల్లో ప్రయాణికులకు, స్థానికులకు ఆ చెట్టు ఎంతో ఉపశమనం కలిగించేదని తెలిపారు. ఇటీవల పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో చెట్ల సంరక్షణ అత్యవసరమైందని, ఇలాంటి చర్యల వల్ల పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గడ్డి మందు నిల్వ అమ్మకాలు నిషేధం

**సత్తెనపల్లి మే 26 (మనసులో మాట):**





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు ది.22.5.2026 ప్రకారం, అత్యంత విషపూరితమైన 'పారాక్వాట్ డిక్లోరైడ్ 24% SL' గడ్డి మందు నిల్వ, అమ్మకాలు వాడకాన్ని తక్షణమే 60 రోజుల పాటు నిలిపివేయాలని
సత్తెనపల్లి మండల వ్యవసాయాధికారి వారు ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. G O Rt No 421, తేది: 22/05/2026 ప్రకారం... ప్రజారోగ్యం, ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా పారాక్వాట్ డైక్లోరైడ్ 24% దాని అనుబంధ రూపాల అమ్మకాలను పూర్తిగా నిషేధించడం జరిగింది.
వైద్య ఫోరెన్సిక్ నివేదికల ప్రకారం ఈ రసాయనం అత్యంత ప్రమాదకరమైనదని, దీనికి ఎటువంటి విరుగుడు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మానవ ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారిందని ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నేపథ్యంలో, పురుగుమందుల చట్టం 1968 లోని సెక్షన్ 27(1) ప్రకారం 2026 మే 22 నుండి అమల్లోకి వచ్చేలా 60 రోజుల పాటు దీనిపై తాత్కాలిక నిషేధం విధించారు. సత్తెనపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పురుగుమందుల దుకాణాలు సందర్శించిన వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పురుగుమందుల దుకాణాలులో ఉన్నటువంటి 360 లీటర్ల పారాక్వాట్ డైక్లోరైడ్ 24% SL (Paraquat Dichloride 24% SL) గడ్డి మందు అమ్మకాలు నిలుపదల చేస్తూ ఆదేశాలు జారీ చేయటం జరిగినది.
అన్ని పురుగుమందుల డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, రిటైలర్లు ఈ గడ్డిమందు అమ్మకాలను, ప్రదర్శనను తక్షణమే నిలిపివేయాలి. రైతులకు సరఫరా చేయరాదు: ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రసాయనాన్ని రైతులకు గానీ, కూలీలకు గానీ అమ్మకూడదు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించి ఎవరైనా పారాక్వాట్ గడ్డిమందును నిల్వ ఉంచినా లేదా విక్రయించినా, వారి పురుగు మందుల లైసెన్స్ రద్దు చేయబడుతుంది పురుగుమందుల చట్టం 1968 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని
మండల వ్యవసాయాధికారి తీవ్రంగా హెచ్చరించారు.

# తీవ్ర ఎండలు వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


**నందిగామ మే 26 మనసులో మాట:**



వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దు. జిల్లాలో తీవ్ర ఎండలు వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని ఎమ్ ఎల్ ఏ తంగిరాల సౌమ్య సూచించారు. వృద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు మజ్జిగ కొబ్బరి నీరు నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని పుచ్చకాయ దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు టోపీ తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని పలుచటి లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. భారీ భోజనాలు మద్యం కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం తలనొప్పి తల తిరగడం వాంతులు అలసట చెమట ఆగిపోవడం స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆ ప్రకటనలో ఎమ్ ఎల్ ఏ సౌమ్య నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హైబ్రిడ్ మోడల్ మహానాడుతో మునుపెన్నడూ లేని హైప్ రావాలి: ప్రత్తిపాటి

- -పార్టీ అధినాయకత్వం ఇటీవల తనకు అప్పగించిన జోన్ పరిధిలోని ఎమ్మెల్యేలకు ప్రత్తిపాటి దిశానిర్దేశం.
- -రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో కలిసి, ఏలూరు, నరసాపురం, రాజమహేంద్రవరం పార్లమెంట్ల పరిధిలోని శాసనసభ్యుల టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట మే 26 మనసులో మాట:**

ప్రత్యక్ష మహానాడును తలదన్నేలా, అంతకు రెట్టింపు ఉత్సాహం, ఉత్తేజంతో త్వరలో జరిగే హైబ్రిడ్ మోడల్ మహానాడును విజయవంతం చేద్దామని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం సాయంత్రం ఆయన మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావుతో కలిసి తనకు కేటాయించిన జోన్ పరిధిలోని ఎమ్మెల్యేలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాసనసభ్యులు ఉన్న కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకొని, నియోజకవర్గాల్లోని క్లస్టర్ ఇన్ ఛార్జులు, బూత్, యూనిట్ ఇన్ ఛార్జులు, పార్టీశ్రేణులతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకోవాలని ప్రత్తిపాటి తెలిపారు. అధినాయకత్వం సమయానుకూలంగా తీసుకున్న నిర్ణయం ఫలితమే హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహణ అని, దాని ఫలితాలు, ప్రభావం తెలుగుజాతికి ఎప్పటికీ గుర్తుండేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం.. యువనేత లోకేశ్ ఆలోచనల సమాహారంతో పార్టీ శ్రేణులకు పసుపు పండగ కానుకను అందిద్దామని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. టెలీ కాన్ఫరెన్స్ అనంతరం ప్రత్తిపాటి, పల్లా శ్రీనివాసరావు, ఇతర ప్రధాన నాయకులతో కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న వర్చువల్ మహానాడు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించి ప్రత్తిపాటి పలు సూచనలు చేశారు.

# లోకేశ్ ఎదుగుదలతో తన రాజకీయ జీవితం ముగుస్తుందన్నదే జగన్ భయం : ప్రత్తిపాటి

- -రూ. లక్ష సభ్యత్వాల్లో చిలకలూరిపేట రాష్ట్రంలోనే మూడోస్థానంలో నిలిచింది
- -నియోజకవర్గంలో 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణా ఏర్పాట్లు
- -29న నిర్వహించే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- -విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మే 26 మనసులో మాట:**





తన అంచనాలకు అందనివిధంగా రాష్ట్రంలో, జాతీయరాజకీయాల్లో లోకేశ్ ఎదుగుతున్న తీరుతో జగన్ లో భయం మొదలైందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తన పనితీరు, సమర్థతతో టీడీపీ యువనేత అటు ప్రజల్లో, ఇటు ప్రభుత్వంలో ఇప్పటికే మంచి పట్టు సాధించి, తన రాజకీయ జీవితానికి ముగింపు పలికే స్థాయికి చేరాడన్న ఈర్ష్య తోనే జగన్, లోకేశ్ ను లక్ష్యంగా చేసుకొని నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక టీడీపీ నేతలతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. లోకేశ్, చంద్రబాబులపై జగన్ విషప్రచారం.. మహానాడు నిర్వహణ.. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు సహా పలు అంశాలపై ఆయన స్పందించారు.

ఐదేళ్లు అధికారంలో ఉండి జగన్ చేయలేని దాన్ని, లోకేశ్ నెలల వ్యవధిలో సాకారంచేసి 15వేలకు పైగా నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాడని ప్రత్తిపాటి చెప్పారు. తాను సృష్టించిన అడ్డంకులు, కోర్టుల్లో వేసిన 200కు పైగా కేసుల్ని దాటుకొని మరీ లోకేశ్ మెగా డీఎస్సీని అమలుచేశాడన్న ఉక్రోషంతోనే జగన్ నిరాధార ఆరోపణలకు తెగబడ్డాడన్నారు. ఇదే విధంగా చంద్రబాబు, లోకేశ్ లు ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీచేసి, 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని నెరవేరిస్తే యువత దృష్టిలో తాను ఎప్పటికీ శత్రువుగానే మిగిలిపోతాన్న భయమే జగన్ తో దుష్ప్రచారం చేయిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. తాను యువత జీవితాలను మత్తులో ముంచితే, లోకేశ్ వారిని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేయడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతునాడన్నారు. విషప్రచారంతో ప్రజల్ని నమ్మించాలన్న లక్షణం జగన్ రక్తంలోనే ఉందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయాల్లో వేగంగా ఎదుగుతున్న లోకేశ్ కు చెక్ పెట్టాలన్న దురాలోచనతో పాటు, చంద్రబాబు, లోకేశ్ ల కష్టంపై, ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న పాజిటివ్ నెస్ పై నెగటివ్ ప్రచారంతో లబ్ధిపొందాలన్నదే జగన్ తాపత్రయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. జగన్ ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడటమే గాక, సూపర్ 6 అమలులోనూ చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారన్నారు. యువనేత లోకేశ్ పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచే దిశగా కసరత్తు చేస్తున్నారని, దానిలో భాగంగానే తాజాగా ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలో సమర్థత, అనుభవానికి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు.

**హైబ్రిడ్ మోడ్ మహానాడుకు గిన్నిస్ రికార్డ్స్ పురస్కారం.**

దేశంలోనే తొలిసారి టీడీపీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మోడ్ మహానాడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కనుందని, ఎల్ఈడీ స్క్రీన్స్, డిజిటల్ అటెండెన్స్, వంటి విభిన్న ఆలోచనలతో ఈ మహానాడు పార్టీ చరిత్రలో ప్రత్యేకస్థానం పొందుతుందని ప్రత్తిపాటి తెలిపారు. దేశ ఆర్థిక పరిరక్షణ కోసమే వినూత్న విధానంలో ఈ సారి టీడీపీ పండగను సరికొత్తగా నిర్వహించాలని అధినేత చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ఆలోచన చేశారన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహానాడు నిర్వహణలోనూ మార్పులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్ల నుంచి ఒక్కో క్లస్టర్ పరిధిలో 500 మంది చొప్పున నియోజకవర్గంలో 5 నుంచి 6 వేల మంది భాగస్వాములు అవుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలోనే శాశ్వత సభ్యత్వాల స్థానంలో చిలకలూరిపేట మూడో స్థానంలో నిలిచిందని, నియోజకవర్గంలోని 12 క్లస్టర్లలో మహానాడు నిర్వహణ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. చంద్రబాబు మార్గదర్శకాలు, లోకేశ్ సూచనలు, అనుగుణంగా మహానాడును విజయవంతం చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్యక్షంగా నెల్లూరులో మహానాడు నిర్వహించి ఉంటే వేల వాహనాలకు లక్షల లీటర్ల ఇంధన ఖర్చయ్యేదన్నారు.

**ప్రజారోగ్య పరిరక్షణే ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రథమ కర్తవ్యం**

నియోజకవర్గంతో పాటు.. పల్నాడు ఇతర జిల్లాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్తిపాటి ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తోందని, దానిలో భాగంగానే 29వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారికి ఉచిత వైద్యసేవలే కాకుండా .. కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని చెప్పారు. శిబిరానికి వచ్చే ప్రజలకోసం భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రతిఏటా మే 29న ప్రత్తిపాటి ఫౌండేషన్, ప్రముఖ వైద్య సంస్థలతో కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. ఈ తరహా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ అనారోగ్య సమస్యల నుంచి బయటపడాలని ప్రత్తిపాటి సూచించారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వార్ రాష్ట్ర కార్యదర్శి ఆడక స్వాములు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, షేక్ మస్తాన్ వలి, మురకొండ మల్లిబాబు, షేక్ వహబ్, బేరింగ్ మౌలాలి, గంజి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌తో మండలనేని చరణ్ తేజ భేటీ

- చిలకలూరిపేట రాజకీయాలపై కీలక చర్చ
- రాజమండ్రిలో ప్రత్యేక సమావేశం

**చిలకలూరిపేటమే 26 మనసులో మాట:**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజమండ్రి పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా పేట నియోజకవర్గానికి చెందిన చురుకైన యువ నాయకులు ప్రదాత మండలనేని చరణ్ తేజ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం శ్రమిస్తున్న యువతరం గొంతుకగా మారిన చరణ్, ప్రస్తుత రాజకీయ ముఖచిత్రాన్ని పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఈ భేటీలో ప్రధానంగా

**పేట ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై చర్చ**

నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు చర్చకు వచ్చాయి. స్థానిక ప్రజా సమస్యలు, కూటమి ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను చరణ్ తేజ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రజల ఆలోచన విధానం ఎలా



ఉంది, రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యూహాలతో ముందుకు వెళ్లాలనే అంశాలపై పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు.

**నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం**

చిలకలూరిపేటలో జనసేన పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ముఖ్యంగా యువతను, మహిళలను పార్టీలో భాగస్వాములను చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నమ్మకాన్ని గెలుచుకోవాలని పిలుపునిచ్చారు.

**చిలకలూరిపేట నియోజకవర్గం మొత్తం 'జనసేన'మయం**

చిలకలూరిపేట నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఉన్న ఆదరణను, జనాభిమానాన్ని మరింత పెంచి, నియోజకవర్గం మొత్తాన్ని జనసేనమయం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మండలనేని చరణ్ తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంపై, ఆయన ఆశయాలపై నియోజకవర్గ ప్రజల్లో విపరీతమైన క్రేజ్ ఉందని, దాన్ని మరింత వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో జనసేన జెండాను ఎగురవేసేందుకు శ్రమిస్తామని చరణ్ తేజ పేర్కొన్నారు.

**యువ నాయకత్వానికి పవన్ కళ్యాణ్ అభినందనలు**

పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో మండలనేని చరణ్ తేజ చేస్తున్న కృషిని, ఆయన ఉత్సాహాన్ని పవన్ కళ్యాణ్ అభినందించారు. భవిష్యత్తులో చిలకలూరిపేట రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని, నిరంతరం ప్రజా పక్షాన నిలబడాలని చరణ్ తేజ కు ధైర్యం చెప్పారు .

# అశుభ్రంగా ఉన్న చికెన్ షాప్ మూసివేతకు కమిషనర్ ఆదేశం



**చిలకలూరిపేటమే 26 మనసులో మాట:**

పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఉన్న మటన్, చికెన్ షాపులను మునిసిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో చికెన్ షాప్ అత్యంత అశుభ్రంగా ఉండటాన్ని గమనించిన కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షాపులో ఈగలు, కీటకాలు వాలకుండా వెంటనే చుట్టూ గ్లాస్ ,అద్దాలు ఏర్పాటు చేయాలని, పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేయాలని యజమానికి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో శుభ్రత పాటించే వరకు ఆ చికెన్ షాపును మూసివేయాలని కమిషనర్ శ్రీహరి బాబు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు.

# కరుణాంతరంగడు... అపార రాయలవారు.. నరసరావుపేట జననేత డాక్టర్ చదలవాడ అరవింద బాబు నిస్వార్థ సేవోత్సవం!








- ఆసుపత్రి రోగుల ఇక్కట్లు చూసి చలించిన ధన్యజీవి
- సొంత నిధులతో 10 'ఏసీ'ల విరాళం – పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తున్న శాసనసభ్యుడు.
- "అడగడుగునా మానవత్వం... ప్రతి చొరవలోనూ ప్రజా క్షేమం... పేదవాడి కన్నీరు తుడవడమే పరమార్థంగా సాగుతున్న ప్రజాస్వామ్య రారాజు!"

**నరసరావుపేట మే 26 (మనసులో మాట):**

ప్రజా సేవను ఒక బాధ్యతగా కాక, నిత్య యజ్ఞంలా భావించే నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన ఉదారతతో మరోమారు ప్రజా హృదయాలను గెలుచుకున్నారు. నిత్యం ఒక సత్కార్యంతో, సమున్నత ఆశయంతో ఉదయాన్ని ప్రారంభించే చదలవాడ వారు.. పల్నాడు జిల్లా ముఖద్వారమైన నరసరావుపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పేద రోగుల కొరకు చూపిన తక్షణ స్పందన నియోజకవర్గవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురిపిస్తోంది. ప్రస్తుత గ్రీష్మ కాలంలో భానుడి భగభగలకు ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల దాటిపోతుండటంతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. ఇటువంటి తీవ్ర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పసి బిడ్డలు పడుతున్న నరకయాతనను కళ్లారా చూశారు. ముఖ్యంగా ప్రసవ గదులు (లేబర్ రూమ్స్), శస్త్రచికిత్స విభాగాల్లో తల్లులు, నవజాత శిశువులు ఉక్కపోతతో విలవిలలాడటం చూసి ఆయన మనస్సు ద్రవించింది. నమ్ముకున్న పేద ప్రజల కోసం ఎంతవరకైనా తెగించే అచంచల గుణమున్న చదలవాడ వారు ప్రభుత్వ నిధుల కొరకు నిరీక్షించకుండా, తక్షణమే తన స్వంత నిధుల నుండి 10 భారీ (2టన్) ఎయిర్ కండిషనర్లను (ఏసి)లను ఆసుపత్రికి విరాళంగా ప్రకటించి, వాటిని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయించారు.ఈ మహోన్నత క్రతువులో ఎమ్మెల్యే పిలుపునకు స్పందించి అండగా నిలిచిన సుబ్బారావు గుప్తాకి, ఫ్యాన్లు సమకూర్చిన కపిల విజయకుమార్ కి, హోల్ సేల్ ధరకే ఏసీలను అందించిన విజేత ఎలక్ట్రానిక్స్ యాజమాన్యానికి, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ వర్లకంటి వెంకటేశ్వరరెడ్డి బృందానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మహానాడు శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ అద్భుతమైన సేవ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అపర సీతారామరాజులా పోరాడే డాక్టర్ అరవింద బాబు దాతృత్వంలో తనే సాటి అని నిరూపించుకున్నారు. ప్రతిరోజూ వెయ్యి మందికి పైగా ఓపీ రోగులు, నెలకు 400 పైగా ప్రసవాలు, వందలాది ఆపరేషన్లు జరిగే ఈ ఆసుపత్రిలో వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చడం ద్వారా ఇటు రోగులకు ఊరట, అటు వైద్యులకు ప్రశాంతత లభించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నియోజకవర్గంలో ప్రతి కార్యక్రమం ఎంతో ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా సాగుతోందని ఈ సంఘటన మరోమారు స్పష్టం చేసింది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక సహకారంతో నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే గట్టి సంకల్పంతో ఉన్నారు.రాబోయే జూన్ మొదటి వారంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఇక్కడికి విచ్చేయనున్నారు.ఈ పర్యటనలో భాగంగా ఆసుపత్రిలో నూతనంగా రూపుదిద్దుకున్న అత్యాధునిక హైటెక్ లేబొరేటరీ, జీవనదాత డయాలసిస్ ప్లాంట్, స్వచ్ఛమైన 'ఆరో' మంచినీటి ప్లాంట్, శిశు సంరక్షణ నియోనాటల్ యూనిట్ బయోమెడికల్ వేస్ట్ డిస్పోజల్ సిస్టం లని ప్రారంభించనున్నారు. అందరూ చల్లగా ఉండాలి, అంతా బాగుండాలి అని కాంక్షించే మన ప్రియతమ ప్రజాప్రతినిధి డాక్టర్ చదలవాడ అరవింద బాబు మహోత్కృష్ట సేవలకు గాను ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎమ్ఓ, వైద్యుల బృందం, స్టాఫ్ నర్సులు, ఆయాలు, సెక్యూరిటీ, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎక్స్‌రే టెక్నీషియన్స్ మరియు అంబులెన్స్ సిబ్బందితో పాటు యావత్ పల్నాడు ప్రజానీకం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఆయన ప్రజాసేవలో ఇలాగే నిరంతరం సాగిపోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నారు.

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరంపర్పాట్లను పరిశీలించిన సీఐ రమేష్



**చిలకలూరిపేటమే 26 మనసులో మాట:**

మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు ను పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీన పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రత్తిపాటి గార్డెన్స్‌లో 43వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను పట్టణ సీఐ రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది (2025) జరిగిన శిబిరానికి దాదాపు 8,000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న బాధితులు హాజరయ్యారని, ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారిలో ఎక్కువ మంది వృద్ధులు, షుగర్ వ్యాధిగ్రస్తులు మరియు వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉంటారు కాబట్టి, వారంతా ఉదయమే అల్పాహారం టిఫిన్ చేసి ప్రశాంతంగా శిబిరానికి రావాలని సీఐ రమేష్ సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు వీలుగా టెంట్లు, కూలర్లు, ఏసీల వంటి అన్ని రకాల సదుపాయాలను ప్రాపర్ గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే వచ్చిన వారికి మధ్యాహ్న భోజన వసతితో పాటు, ఎప్పటికప్పుడు మజ్జిగ సరఫరా కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని, ప్రజలందరికీ వైద్య పరీక్షలు పూర్తి చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. కాబట్టి ప్రజలు ఎవరూ కంగారు పడకుండా, ఒకేసారి గుంపులుగా వచ్చి తొక్కిసలాట వంటి పరిస్థితులకు తావివ్వకుండా, విడతల వారీగా ప్రశాంతంగా వచ్చి వైద్యసేవలనువినియోగించుకోవాలని కోరారు. పోలీస్ శాఖ తరపున కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ రమేష్ స్పష్టం చేశారు.

## ఆటోనగర్లో భారీ అగ్నిప్రమాదం!





**తెనాలి మే26మనసులో మాట:**

మండలంలోని సోమ సుందరపాలెం లోని ఆటోనగర్‌లో కెమికల్ ఫ్యాక్టరీలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని, ఫైరింజన్ సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు